






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 2, ఆగస్టు, 2025


చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణా రాష్ట్రాన్ని రెండు దశాబ్దాల కాలం పాలించి గత ఎన్నికలలో ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకొని ప్రస్తుతం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తుండడంతో ప్రజలు ఏమనుకుంటారోననే సోయి లేకుండా పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. తాము పట్టించుకోకుండా వదిలేసిన ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చాలంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. 9 ఏళ్ల పైచిలుకు అధికారంలో ఉండి వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన ప్రజా సమస్యలను రెండేళ్ల క్రితం అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని పరిష్కరించాలని డిమాండ్ చేయడం విడ్డూరమని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

# పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలు కనబడలేదట?

- ఈతవాగు సమస్య అధికారంలో ఉన్నప్పుడు తెలియదట!
- మళ్లీ అధికారంలోకి వస్తే నిర్మిస్తారట
- ఓట్ల కోసమే పాట్లు అంటున్న ప్రజలు



వివరాలు 2 లో..

- షీ టీమ్స్ - ఏహెచ్టీయు కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




# సమస్యల నిలయంగా బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్.. హాస్టల్

- ఇరుకు గదుల్లో విద్యార్థుల ఇక్కట్లు
- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట పట్టణంలో మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాలలో బాలికల హాస్టల్లో అడుగడుగునా సమస్యల తో నిండి ఉంది. విద్యార్థుల ఎదురుకొంటున్న ఇక్కట్లు అంతా ఇంతాకాదు. విద్యార్ధులకు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకోవటానికి, తరగతులు ముగిసిన తరువాత అన్ని వసతులతో ఇంటిని తలపించేవిధంగా సౌకర్యాలు హాస్టల్ లో వుండే విధంగా ప్రభుత్వం పలు ప్రణాళికలు అందించిన ఇక్కడ ఇరుకైన గదులలో హాస్టల్ లో ఉండే విద్యార్థులు అనేక ఇబ్బందులు గురికాక తప్పటం లేదు. హాస్టల్ చిన్నది కావడంతో గదులు ఇరుకుగా పిల్లలు మెదలటానికి కూడా అనేక ఇబ్బందులు పడుతూ హాస్టల్ లో వుండక తప్పటంలేదు.

2వ పేజీలో...



# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఫ్రైడే డ్రైడే ను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూ ని నివారిద్దాం
- పాత వస్తువులు, కూలర్స్, పూలకుండీలలో నీరు నిల్వ ఉంచరాదు
- ఖమ్మం నగరం 3వ డివిజన్ లోని రెయిన్‌బో నగర్ నందు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో, సూర్య మేజర్ న్యూస్ : ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రైయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రే మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

2లో

# మహిళల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకునేందుకు చుంచుపల్లిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్, ఏహెచ్టీయు (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం సందర్శించారు.

2లో

# సమస్యల నిలయంగా బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్.. హాస్టల్

మొదటి పేజీ తరువాయి

గతంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి పర్యటనల అనుసారం ఈ హాస్టల్ ను సందర్శించి అనేక మార్గదర్శకాలు జారీ చేసి ఉన్నారు. విశాలంగా పిల్లలు చదువుకోవటానికి అన్ని సదుపాయాలు వుండే విధంగా మంచి వాతావరణం విద్యార్థులకు అందించేలా చర్యలుచేపట్టాల్సిందిగా వారు పదేపదే తెలియజేశారు.ఈ హాస్టల్ లో 350మంది విద్యార్థులు మరియు సిబ్బంది ఉన్నారు.

## మురికినీరు అంత ఒకేచోట



ప్రధానంగా ఈ హాస్టల్ కు వినయోగించబడ్డ నీరు బయటకు పంపే డ్రైనేజీ వ్యవస్థ లేదు.డ్రైనేజీ లేకపోవటంతో విద్యార్థులు అవనరాలనివింతం,వంట చేయటానికి వాడే నీరు మొత్తం స్కూల్ వెలుపల కాళి స్థలంలో పెద్ద మురికి గుంటగా ఏర్పడి దుర్వాసన వెదజల్లుతుంది. ఈ మురికి నీటి వల్ల విద్యార్థులు, సిబ్బంది అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం లేకపోలేదు. యాజమాన్యంతో డ్రెయిన్ నిర్మిస్తామని సంబంధిత అధికారులు ఎన్ని సార్లు సంప్రదించిన చర్యలు మాత్రం శూన్యం.

## ప్రిన్సిపాల్ వివరణ

ప్రిన్సిపాల్ మాత్రం డ్రైన్ లేదు కానీ భావన యాజమాన్యం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు.మంచి భవనం కోసం ఎదురు చూస్తున్నాం.దొరికితే వెళ్ళిపోతాం అని వివరించారు.

# మహిళల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, బ్లాక్ మెయిల్, ర్యాగింగ్ వంటి ఘటనలకు తక్షణమే స్పందించేందుకు షీ టీమ్స్ పని చేస్తోందని తెలిపారు. బాధిత మహిళలు 8712682131 నంబర్‌కు ఫోన్ చేసి సహాయం కోరచ్చని చెప్పారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులను కౌన్సిలింగ్‌కు పిలిచి, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, కళాశాలల వద్ద షీ టీమ్స్ నిరంతరం గస్తీ లో ఉంటాయని చెప్పారు. ఏహెచ్టీయు బృందాలు మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలు, వ్యభిచార నిరోధం వంటి అంశాల్లో పని చేయాలని సూచించారు. మఫ్టీ దుస్తుల్లో ఉన్నా విస్తృతంగా పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము, ఏఎస్సై నాగయ్య, సభ్యులు మల్లికాంబ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన వేముల నరేష్ బాబు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్గా నూతన బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి వీరబాబును కార్యాలయంలో శుక్రవారం మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో గ్రంధాలయం ఏర్పాటుకు కృషి చేయాలని అయనను కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ అహ్మద్ షేక్ ఆధార్ బాబా నాయకులు భారత్, తదితరులున్నారు.

# పదేళ్ల పాలనలో ప్రజా సమస్య కనబడలేదట?

మొదటి పేజీ తరువాయి

చర్ల మండలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు వర్షాకాలం వస్తే ఈతవాగు పొంగి రోజుల తరబడి జలదిగ్బంధనంలోనే ఉంటారు. లింగాపురం పాడు నుండి గొంపల్లి వెళ్లే మార్గంలో ఈతవాగు పై హై లెవెల్ వంతెన నిర్మించాలని గొంపల్లి, లింగాపురం, కొత్తపల్లి, మొగళ్లపల్లి, సి కత్తిగూడెం గ్రామపంచాయతీల ప్రజలు దశాబ్దాలుగా కోరుతున్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా వారి గోసను ఎవరూ పట్టించుకోలేదు. రెండు దశాబ్దాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల దృష్టికి కూడా గతంలో ఈతవాగు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక ప్రజలు తీసుకువెళ్లారు.ఖచ్చితంగా బ్రిడ్జి కట్టిస్తామని తూతూ మంత్రపు హామీలు ఇచ్చి తప్పుకున్న బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను ఏ విధంగా ఓట్లు అడగాలో అర్థం కాక తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఈతవాగు పై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీలతో పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. పైపెచ్చు ఈత వాగు సమస్య తన దృష్టికి ఇంతవరకు రాలేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నట్లుగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కమిటీ తరఫున పత్రిక ప్రకటన ఇచ్చారు. ఈ ప్రకటనను చూసి జనాలు విస్తుపోయారు. పదేళ్లు అధికారంలో ఉండి నిర్మించని వంతెన మళ్లీ అధికారంలోకి వస్తే నిర్మిస్తామనడంలోనే వారికి ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందని, మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. తమ హయాంలో చేసిన మంచి పనులను చెప్పుకొని ఓట్లు అడగాలి కానీ తొమ్మిదేళ్లు నిర్లక్ష్యం చేసిన పనులను మళ్లీ అధికారంలోకి వచ్చాక చేస్తామనడం ఏమిటని కొందరు బిఆర్ఎస్ నాయకులే చాటుగా చెప్పుకుంటున్నట్టు వినికిడి.ఇదంతా స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు వేయించుకోవడానికేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు,పాకోలర్లు, కుండలు, పాత టైర్లు, సీసాలు, నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** బీజీ కొత్తూరు గ్రామం లోని సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు, పంపుహౌస్,కాలువ నిర్మాణ పనుల లో బాంబ్ బ్లాస్టింగ్ వలన దెబ్బ తిన్న నివాస గృహాలకు ఇందిరమ్మ ఇళ్లు లు స్పెషల్ ప్యాకేజీ కింద మంజూరు చేయించాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ని మండల కాంగ్రెస్ నాయకులు కమటం నరేష్,పర్వత నరేష్ కోరారు.

# బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన ఏరియా జీఎం కృష్ణయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జూలైనెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జియం వి.కృష్ణయ్య వెల్లడించారు. 2025 జూలై నెలకు నిర్దేశించిన బొగ్గుఉత్పత్తి 2.13 లక్షల టన్నులకుగాను 1.33 లక్షల టన్నుల బొగ్గుతీసి మొత్తం 62శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.11లక్షల టన్నుల బొగ్గును రైల్వేమార్గం ద్వారా, 0.58 లక్షలటన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 0.42, ఇల్లందు ఏరియాలో మొత్తం 1.10 లక్షలటన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని తెలియజేశారు. జూలై నెలలో 3రేకుల ద్వారా బొగ్గురవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గులక్ష్యం 10.48 లక్షల టన్నులకు గాను 8.85 లక్షల టన్నులు బొగ్గుఉత్పత్తి చేసి 84శాతంతో ఉన్నామనీ స్పష్టం చేశారు. రక్షణతో కూడిన బొగ్గుఉత్పత్తికి కృషిచేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు జ్ఞాపకార్థంగా రైతు వేదికకు వాటర్ ఫిల్టర్ బహూకరణ



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి నాయకుడు కొమరం నరసింహారావు దొర గుండెపోటుతో మృతి చెందిన సంగతి విధితమే వారి జ్ఞాపకార్థంగా శుక్రవారం మర్కోడు రైతు వేదికకు వచ్చే రైతులకు దాహార్తి తీర్చడంమే లక్ష్యంగా వారి కుమారుడు కొమరం వినోద్, తల్లి అనసూర్య రూ 12 వేల విలువగల వాటర్ ఫిల్టర్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో విజయ్, గ్రామ పెద్దలు కొమరం వెంకటేశ్వర్లు,పాయం నరసింహారావు, కొమరం సాగర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన అడిషనల్ డిఎంహెచ్ఓ



**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)** - మండలకేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్.సైదులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అన్ని రకాల ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాంల అన్ని ఇండికేటర్లలో 100% అచీవ్మెంట్ సాధించాలన్నారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మలేరియా డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అదేవిధంగా ఆశాల సహాయంతో ప్రతి రోజు రాపిడ్ ఫీవర్ సర్వే ప్రతి గ్రామంలో నిర్వహించాలనీ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని ఆస్పత్రి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్. సంకీర్తన,డాక్టర్ . శివ కుమార్, పాయం శ్రీను, హెచ్ఈఓ లింగా నాయక్, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు మాల మహానాడు ఆధ్వర్యంలో విద్రోహ దినం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** - జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు శుక్రవారం నాడు ఇల్లందులో ఉద్రోహ దినాన్ని పాటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆదేశానుసారం పట్టణ కమిటీ అధ్యక్షతన జరిగిన జరిగిన విద్రోహ దినం కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది రాజ్యాంగ విరుద్ధమని గౌరవ పార్లమెంట్లో ఆమోదించాల్సిన వర్గీకరణ బిల్లును, గౌరవ సుప్రీంకోర్టు ద్వారా ఇచ్చిన నటువంటి తీర్పుని మాలలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని, వెంటనే రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్ , ఉపాధ్యక్షులు మలిపెద్ది కమలాకర్ సెక్రెటరీ అబ్బూరి సునీల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ చనుమల రామకృష్ణ, కమిటీ సభ్యులు మారెల్లి శ్యాం కుమార్, పదముత్తం సంతోష్, వీరభద్ర, ప్రవీణ్, మేడిపల్లి బాబూరావు, దైద శంకర్, బియ్యాని ప్రభుదాస్, జాగేటి ఇమ్మానియేల్, మైపా బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి 54వ జయంతి వేడుకలు





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** - భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి 54వ జయంతి వేడుకలు భద్రాచలంలోని దివ్యాంగుల అభయ సేవా ఆశ్రమంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మాజీఎమ్మెల్యే కుంజా సత్యవతి భర్త కుంజ ధర్మ, మాట్లాడారు. కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కా ర్య క్ర మా లు నిర్వహించడం జరిగిందని, నేడు ఆమె జయంతి వేడుకల్లో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన వికాసం స్పెషల్ స్కూల్ (మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల మధ్య ఇటువంటి కార్యక్రమములు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కల్పిస్తూ ప్రేమతో నిండిన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు, చినబాబు దొర, ఆవుల సుబ్బారావు, రామ్మోహన్ రావు, నిఖిల్ తదితరులు పాల్గొని, దివంగత నేత కుంజా సత్యవతిగారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో మునగ మొక్కలను నాటిన సిబ్బంది

## వన మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)** - మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పురం కనకయ్య స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మునగ చెట్టుకున్న విశిష్టత , ఆరోగ్యానికి సంబంధించిన ఉపయోగాలు, ఔషధ గుణాలు గురించి జిల్లా కలెక్టర్ స్ఫూర్తి తో ఇల్లందు ఏరియా ఆసుపత్రి లో వైద్య సిబ్బంది 150 మునగ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసన సభ్యుడు కోరం కనకయ్య,జిల్లా ఆసుపత్రులు సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. మునగతో పాటు ఆసుపత్రిలో ఖాళీ ప్రదేశంలో ఉసిరి,దానిమ్మ, నిమ్మ మొక్కలు నాటారు.మునగలో ఎన్నో మంచి ఔషధ గుణాలు ఉన్నాయని రోగనిరోధక శక్తిని పెంచుతుంది,గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది,రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, జుట్టు పెరుగుదలకు పడుతుందని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు తెలిపారు.

## అదనపు ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

ఇప్పుడున్న ఆపరేషన్ థియేటర్కు అదనంగా మరొక నూతన ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఇల్లందు హాస్పిటల్ లో దినదినం ఓపి పేరుగుతున్న దృశ్య మందుల కొరత లేకుండా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఇల్లందు వైద్యశాల సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ ఎం ఓ డాక్టర్ రామ్ నివాస్, ఈహెడ్ నర్స్ ఫర్జానా, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్ విధానం ప్రభుత్వం రద్దు చేయాలి

**పెరిగిన ఎస్సీల జనాభా ప్రతిపాదికన 20 శాతం రిజర్వేషన్ పెంచాలి...**

**మాలల సంక్షేమ భవన నిర్మాణానికి 5 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలి..**

**మాలల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...**

**భద్రాచలంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన మాల జేఏసీ....**




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**- షెడ్యూల్డ్ కులాల వర్గీకరణలో రోస్టర్ పాయింట్ విధానము రద్దు చేయాలని భద్రాద్రి జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్స్ విధానం రద్దు చేయాలంటూ డిమాండ్తో శుక్రవారం భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల జెఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాల జేఏసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి ప్రసంగించారు. మాలల హక్కుల సాధనలో భాగంగా మరొకసారి ఎస్సీ వర్గీకరణ అమలు రోస్టర్ విధానంకు వ్యతిరేకంగా మాలలు ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు బలమైన ఉద్యమాన్ని నిర్వహించి మాలల బలాన్ని సమాజానికి చూపించామని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో షెడ్యూల్ కులాల వర్గీకరణలో రోస్టర్ పాయింట్ విధానం తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న మాలజాతి విద్యార్థిని, విద్యార్థులకు, కాలేజీ అడ్మిషన్లు, విద్య,ఉద్యోగం, ఉపాధి కోల్పోయే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర అన్యాయం చేస్తుందని రేవంత్ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇచ్చిన సూచనలు పాటించకుండా వర్గీకరణ మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మాల విద్యార్థిని, విద్యార్థులకు, తీవ్రమైన అన్యాయం చేయడం పట్ల ప్రభుత్వం తీరుపై ఆయన మండిపడ్డారు. వెంటనే రోస్టర్ పాయింట్స్ ను సరి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్, సంక్షేమ పథకాలలో వర్గీకరణ చేయరాదని, పెరిగిన ఎస్సీల జనాభా ప్రాతిపదికన 20% శాతం రిజర్వేషన్లు పెంచాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ,ఎస్టీ వర్గాల వారికి రిజర్వేషన్లు అమలు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదు.మూసివేసిన ప్రభుత్వ రంగ సంస్థలను పునరుద్ధరించాలి.మాల సంక్షేమ భవన నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి రూ10 కోట్లని మంజూరి చేయాలని, హైదరాబాదులో లోయర్ ట్యాంక్ బండ్ క్రింద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసంగాలు, రాసిన వ్యాసాలను రాష్ట్రప్రభుత్వం ముద్రించాలి. మాల కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ అధ్యక్షులు డేగల శివ,బుయ్యన వీరబాబు,చెట్టి రాజరత్నం, తుమ్మల కిరణ్, కొట్టే అనిల్ కుమార్, దార కార్తీక్, చలికాని రమేష్, మహిళలు పాల్గొన్నారు.

# ఇల్లందు సీఐ సురేష్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**- ఇల్లందు నూతన ఎస్ హెచ్ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ కుమార్ గౌడ్ ని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారుని లా అండ్ ఆర్డర్కు సహకరించి తమ సహకారాన్ని అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, పట్టణ కార్యదర్శి దశావత్ శ్రీహరి, సీనియర్ నాయకులు కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, మైపా బాలరాజు, దగ్గుల లింగయ్య, కందిరవి, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ, పాదిలా శ్యామ్, గోగేలా రాజేష్, దేవరకొండ నవీన్, ముక్కు శ్రీవెద్, వాసం వినీత్, చిటికెలా క్రాంతి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

శనివారం 2, ఆగస్టు, 2025

# కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ గురుకులాలు







## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...

### ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ గురుకులలు తీర్చిదిద్దామని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి గురుకుల కళాశాల ప్రాంగణంలో మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలలో నూతనంగా ప్రవేశించిన విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వాతావరణంలోకి అడుగుపెట్టిన విద్యార్థులలో ఉత్సాహం నింపటానికి భరోసా కల్పించడానికి ఫ్రెషర్స్ డే నిర్వహిస్తారని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల గౌరవం, క్రమశిక్షణతో పాటు తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో నైపుణ్యం సంపాదించాలన్నారు. విద్యార్థులకు సబ్జెక్ట్ తో పాటు జనరల్ నాలెడ్జ్ గురించి అధ్యాపకులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నూతన విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూస్, యూనిఫామ్, బెడ్ షీట్స్ ను పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోత్ వెంకటేశ్వర్లు,, గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ చైతన్య, బీసీ గురుకులం అధ్యాపక బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బదిలీ సర్వీస్‌ను గ్రాడ్యూటీగా లెక్కించి ఇచ్చిన ఐటీసీ యాజమాన్యం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** ఐటీసి పేపర్ బోర్డ్ కర్మాగారంలో గతంలో కొంతకాలం బదిలీ కార్మికులుగా పనిచేసి పర్మినెంట్ కార్మికుడైన తరువాత రిటైర్ అయిన కార్మికులకు గ్రాడ్యూటీ లెక్కించేటప్పుడు ఎంప్లాయి సర్వీ సు మాత్రమే కాకుం డా బదిలీ సర్వీస్ కూడా లెక్కించి ఐటిసి యాజమాన్యం ఇచ్చిందని ఐఎన్ టియుసి, మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు గోనే రామారావు. యారం పిచ్చిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్ టియుసి, మిత్రపక్షాల పోరాట ఫలితమే నేడు రిటైర్ అయిన బదిలీ కార్మికునికి బదిలీ సర్వీస్ ని కూడా పరిగణించి గ్రా డ్యూటీ లెక్కించి ఇవ్వటం జరిగిందన్నారు.ఈ గ్రేట్యు టీ లెక్కింపు, నేడు ఒక్కరిద్దరితోనే కాకుండా 2005 నుండి నేటి వరకు బదిలీగా జాయిన్ అయి ఎంప్లాయ్‌గా మారిన భవిష్యత్తులో మార బోతున్న వందల మంది కార్మికులకు లక్షల రూపాయల లాభం చేకూరుస్తుందని వారన్నారు. జూన్‌లో రిటైర్ అయిన కార్మికునికి కేవలం ఎంప్లాయ్ సర్వీస్ మాత్రమే లెక్కించి చెక్కు రెడీ చేసినటు వంటి యాజమాన్యంతో వాదించి ఆరోజు అది ఇవ్వకుండా అడ్డుకున్నామని వారు పేర్కొన్నారు. ఇది కార్మికుల విజయంగా భావిస్తున్నామ న్నారు ఐ ఎన్ టియుసి, మిత్రపక్షాలు ఎల్లప్పు డూ కార్మిక పక్షాన నిలుస్తూ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతాయని వారు అన్నారు. మరో సారి రుజువైందన్నారు. అదేవిధంగా పెండింగ్ సమస్యలపై జరగబోవు 14వ వేతన ఒప్పందం ఒక మంచి వేతనం ఒప్పందం జరిగే విధంగా పో రాడుతామన్నారు. బదిలీ సర్వీస్ ని కూడా గ్రా డ్యూటీ గా లెక్కించి ఇచ్చిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# సింగరేణి స్థలమంటూ 21ఏరియా రైతులపై సింగరేణి అధికారుల దౌర్జన్యం

### అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** న్యాయబద్ధంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవసాయం చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న రైతులపై ఇల్లందు ఏరియా సింగరేణి అధికారుల దౌర్జన్యాలను ఖండిస్తున్నామని రైతులను బుల్డోజర్తో తొక్కిస్తామన్న సంబంధిత ఎస్అండ్పీసీ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 21 ఏరియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 21ఏరియా విజయలక్ష్మి నగర్ 588సర్వే నంబర్లోని 7ఎకరాల 30గుంటల భూమిని సంబంధించి గతంలో నోటీసులు ఇచ్చారని ఇక్కడి రైతులు ఆర్డీఓకి అప్పీలు చేసుకోగా కేసు కోర్టులో నడుస్తోందని తెలిపారు. బానోత్ శంకర్ అనే రైతు తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్తో దున్నుతుండగా సింగరేణి ఎస్అండ్పీసీ అధికారులు ట్రాక్టర్ తాళాలు లాక్కుని దొంగలు చోరీచేసిన సొత్తును తెచ్చే దొంగల వ్యానులో బలవంతంగా ఎక్కించి వారి కార్యాలయానికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. అక్కడ్నుంచి ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకెళ్ళి చెప్పగా నోటీసులు రాని వ్యక్తి నోటీసులతో సంబంధం లేనివ్యక్తి తన పొలంలో దున్నితే తమకెంటని ప్రశ్నించారని వివరించారు. సింగరేణికి రెవెన్యూ అధికారులు చూపించిన భూమి కాకుండా మొత్తం భూమిమాది అని గిరిజన రైతులపై దౌర్జన్యం చేయడం, రైతులపై బుల్డోజర్ తొక్కిస్తామని సింగరేణి అధికారులు బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు. గత 60 ఏళ్లుగా తాతముత్తాతల నుండి సంక్రమించిన 588 సర్వే నెంబర్లోని 24 ఎకరాలలో 16మంది గిరిజన రైతులు పహాని, పట్టాలు, బ్యాంకు నుండి వ్యవసాయరుణం పొందిన ఆభూములు గిరిజన రైతులవి కాదని, ఏడుగురికి నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికే సింగరేణి కారణంగా 21 ఏరియా పూర్తిగా నాశనం అయిందని జెకె -5 ఓసి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న వారికి 2013లో సింగరేణి సంస్థ ఇచ్చినవిధంగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గిరిజన రైతులను దొంగలుగా తీసుకుపోయి ఎస్అండ్పిసి కార్యాలయంలో నిర్బంధించిన సింగరేణి అధికారులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. జెకె-5 ఓసి విస్తరణలో భాగంగా పూసపల్లి, 24 ఏరియా, విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ ఏరియాలలో ఇల్లందు మనుగడను దృష్టిలో ఉంచుకుని వచ్చే నూతన ఓసికి మేమందరం అనుకూలమేనని భూములు, ఇండ్లు కోల్పోతున్న వారికి గతంలో మాదిరిగానే ప్యాకేజీ ఇచ్చి నిర్వాసితులను ఆదుకోవాలని అన్నారు. ఎటువంటి ప్యాకేజీ ఇవ్వకుండా జెకె5 విస్తరణను చేపడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు అబ్దుల్ నభి, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, వడ్ల శీను, చాందవత్ రమేష్, తాండ్ర లక్ష్మీనారాయణ, క్లింట్ రోజ్, ఎట్టి హరికృష్ణ, గుగులోతు రాందాస్, భాస్కర్, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల విద్యా వనరుల శాఖ కార్యాలయ భవన నిర్మాణా పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంఈఓ కార్యాలయా భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. భవన నిర్మాణానికి ఆలస్యం గల కారణాలను కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత శాఖ అధికారులతో చరవాణి ద్వారా ఎమ్మెల్యే మాట్లాడి సమస్య పరిష్కరించారు. ఈనెల 13న భవన నిర్మాణం పనులు పూర్తిచేసుకుని ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోత్ వెంకటేశ్వర్లు, ఇడబ్ల్యూసి ఎఈ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్వోని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ సభ్యులు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** కారేపల్లి మండల నూతన ఎమ్మార్వోగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన అనంతుల రమేష్‌ని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోకు పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లాప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, మొగరంపల్లి కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీపై టీఆర్ఎస్ నాయకుల తప్పుడు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### కమిషన్ కోసం కాలేశ్వరం ప్రాజెక్టును వాడుకున్న టీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించిన సిగ్గులేదు : కాపా కృష్ణమోహన్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** బనకచర్ల గోదావరి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి తెలుగు దేశం పార్టీ మీద చేస్తున్న తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోకపోతే బిఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వారి కుటుంబ సభ్యులు కేటీఆర్, హరీష్ రావు లకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ప్రజల మద్దతు కూడా గట్టుకొని మీకు పుట్ట గతులు లేకుండా చేయడం కాయమని కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ కాపా కృష్ణమోహన్ హెచ్చరించారు. శుక్రవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడరు. ప్రతి ఏటా గోదావరి జలాలు 3వేల టిఎంసి నీరు హృదగ సముద్రం లో కలిసి పోతుంటే 10 సంవత్సరాల పాటు ప్రజలు అధికారము కట్టబెడితే కేసీఆర్ చేత గాని పాలన చేసి తెలంగాణ ప్రజల ను మోసము చేసి నియంత పోకడలతో అప్పుల తిప్పలు చేసి నీవు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి నిదర్శనంగా నిలిచిందని ఆరోపించారు. కమిషన్లు కోసం కక్కుర్తి పడి క్వాలిటీ లేకుండా లోపభూయిష్టం నిర్మాణం జరిపితే పిల్లర్స్ పగిలిన దృశ్యం నిజం కాదా ! విచారణ కమిటీ ముందుకు హాజరు అయి ప్రాజెక్ట్ డ్రాయింగ్ ఇంజనీర్స్ మీద నిరంకుశ ధోరణి అహంకారం తో నేరం మోపినా ఘటన లు ప్రజలకు తెలుసునన్నారు.పరిపాలన మొత్తం బ్రోకర్ రాష్ట్ర సమితిగా పేరు పడ్డ నీకు నీ కుటుంబ సభ్యులకు సిగ్గు శరం లేకుండా తెలుగుదేశం పార్టీనీ మీ నోటి దూలతో దురుసు తనం మాటలు ఉపయోగిస్తూ ప్రాంతీయ విభేదాలు సృష్టించాలి అనుకుంటే తెలంగాణా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగు ప్రజలు మిమ్ములను మీ పార్టీ నీ హుస్సేన్ సాగర్ లో కలపడం తథ్యం అని నీవు చేపట్టిన సంక్షేమ పథకాలు కమిషన్లు నీ పార్టీ ఎమ్మెల్యేలకు గులాబీ బ్రోకర్లకు పనికి వచ్చాయి తప్ప నిజమైన లబ్ధి దారులకు అందలేదన్నారు. ఈ సమావేశంలో కళ్యాణం లక్ష్మీపతి పట్టణ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశం లో తెలుగుదేశం నాయకులు ఎస్‌సి సెల్ కత్తి శీను,బీసీ నాయకులు దుర్గారావు, మండల కమిటీ అధ్యక్షులు మైనేని బాబు, కొండపల్లి నాగయ్య, జిల్లా నాయకులు వడ్ల ముడి పూర్ణ చంద్రరావు, మేదరమెట్ల నారాయణ,వైఆర్ రంగయ్య, అప్పారావు,తెలుగుయువత నాయకులు,వీరమాచినేని నరేష్,వెంకటేష్,తోట కోటేశ్వరరావు,వీరయ్య, చనుమోలుశ్రీను,వేములపల్లి శ్రీను,పగడాల వెంకన్న, పాల్గొన్నారు

# పేద ప్రజలకు అమ్మగా.. అండగా....

**– జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఆకస్మిక మృతి.**

**– రాజు సాయి మందిరం ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో విషాదం నెలకొంది. శ్రీ రాజ సాయి మందిరం వివిఎం బంజర్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ సిఐ జన్నారెడ్డి నరసింహారెడ్డి సతీమణి సంఘ సేవకురాలు జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి గురువారం రాత్రి ఆకస్మిక మృతి చెందారు. ఆమె మరణ వార్తతో పెనుబల్లి మండల ప్రజలు, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీ రాజ సాయి మందిరం ట్రస్ట్ స్థాపించి తన భర్త నరసింహ రెడ్డి సహకారంతో జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి అనేక సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు అందిస్తున్నారు. బడుగు బలహీన వర్గాల పేదలకు అండగా నిలిచారు. గత 20 ఏళ్లుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు పెనుబల్లి మండలంలో ఇతర ప్రాంతాలలో నిర్వహించి అనేకమంది కంటి సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరణించిన వారి నేత్రాలను సేకరించి నేత్ర నిధికి పంపి కంటి చూపు కరువైన వారికేందరికో కంటి వెలుగులు ప్రసాదించారు. అలాగే పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగులు ఇతర వస్తువులను ఉచితంగా అందజేశారు. కరోనా సమయములో పేద ప్రజలకు శ్రీ రాజస్థాయి మందిరం ట్రస్ట్ ద్వారా తమ స్వంత ఖర్చులతో నిత్యవసర వస్తువులను మాస్కులను ఉచితంగా పంపిణీ చేశారు. క్వారంటైన్‌లో కరోనా వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేసి కరోనా సోకి మరణిం చిన వారిని దహన సంస్కారాలకు సహాయ సహకారాలు అందించారు. తమ కుమారుడు జ్ఞాపకార్ధంగా శ్రీ రాజ సాయి మందిరం నిర్మించి మందిరంలో ప్రతి గురువారం పేద లకు అన్నదానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మండలంలో మతిస్థిమితం లేని వారిని గుర్తించి వారిని అన్నం ఫౌండేషన్ సమా చారం అందించి అన్నం ఫౌండేషన్ ద్వారా మస్తీస్థి మితం లేకుండా తిరుగుతూ బిక్షం ఎత్తుకుని అనాధలుగా తిరుగుతున్న వారిని ఆదరించి అన్నం ఫౌండేషన్ సంస్థకు తరలించి వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గాలలో కొన్ని కోయ గూడాలకు తాగునీటి సదుపాయం కల్పించి వారికి మౌలిక వసతులు వైద్య సహాయం కల్పించి అడవి బిడ్డలకు అండగా నిలిచారు. వారి పిల్లలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ విధంగా పెనుబండ్ పెనుబల్లి మండల పరిధిలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో వారి సేవలను కొనసాగిస్తూ పేద ప్రజలకు అమ్మగా ఆమె అండగా నిలిచారు. నోరు లేని మూగ జీవాలకు సైతం ఆమె అండగా నిలిచారు. నెలకు ఒకటి రెండు రోజులు నీలాద్రిశ్వరి ఆలయం వద్ద వానరాలకు ఆహారం అందించేవారు. ఇలా తమకు తోచిన సహాయ సహకారాలు పేదలకు అందిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అనేకమంది పేదలకు భర్త జన్నారెడ్డి నరసింహారెడ్డి తో కలిసి విజయ నరసింహారెడ్డి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. విజయ నరసింహారెడ్డి గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు అన్న వార్త తెలిసి మండల ప్రజలను కలిసివేసింది. పెనుబల్లి మండల ప్రజలు, రాజకీయ ప్రముఖులు, కుల సంఘాల నాయకులు, మానవతావాదులు పలువురు ఆమె సేవలను కొనియాడుతూ ఆమె పార్థివ దేహాన్ని దర్శించి నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించాలి

**– తెలంగాణ గిరిజన సమాఖ్య డిమాండ్.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలం లోని పర్యాటక ప్రాంతమైన పులి గుండాల ఎకో టూరిజం ప్రాజెక్టులో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ పెనుబల్లి మండల పరిధిలో దట్టమైన గుట్టల నడుమ నీటితో సుందరంగా కనిపించే పులిగుండాల ప్రాంతం ఎకో టూరిజం పేరుతో అభివృద్ధి పరచడం సంతోషకరమని అన్నారు. పులిగుండాల నుండి పల్లేల బావి గుట్ట వరకు ఏకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా అనేక పనులను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారని, దీంట్లో సరిహద్దు గ్రామాలు పూర్తిగా గిరిజన గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న అటవీ హక్కుల చట్టం, గిరిజన చట్టాలు అనుసరించి స్థానిక గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పులిగుండాల వద్ద కాటేజీల నిర్మాణాలు జరుగుతున్నాయని వాటి నిర్వహణ, క్యాంటీన్లు నిర్వహించుకోవడానికి చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, వాహనాలకు డ్రైవర్లుగా, ఇంకా ఇతర పనులకు గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వా లని ఆయన కోరారు. స్థానికంగా అనేక సంవత్స రాలుగా అడవిని ఆధారపడి వన సంరక్షణ సమితి పేరుతో వి ఎస్ ఎస్ కమిటీలు ఏర్పాటు చేశారని అన్నారు. వాటి ఆధ్వర్యంలో జామా యిల్ ప్లాంటేషన్లు వేశారని అవి కటింగ్ కు వచ్చి అనేక సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పర్మిషన్లు ఇవ్వడం లేదని తక్షణం వివిఎస్ఎస్ ప్లాంటేషన్ల కటింగ్ కు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. దీనిపై త్వరలో ఉన్నతా ధికారులను గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి సమస్యలను వివరిస్తామని ఆయన తెలిపారు.

# ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**– అధ్యక్షుడిగా సోనీ స్టూడియో భాష , సెక్రటరీగా రాంబాబు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఫోటోగ్రఫీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నం కనకారావు ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల కమిటీని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి కి అధ్యక్షుడిగా సోనీ స్టూడియో భాష ,సెక్రటరీగా రాంబాబు, ట్రెజరర్ గా శ్రీరామమూర్తి అధ్యక్షుడు గా నిన్ను కోడం ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ యూనియన్ ని అన్ని విధాల ముందుకు తీసుకెళ్తూ టెక్నాలజీకి అనుగుణంగా మండల ఫోటోగ్రాఫర్ల కి వర్క్ షాపులు జిల్లా సహకారంతో పెట్టిస్తానని అదేవిధంగా ప్రతి ఫోటోగ్రాఫర్ కి ప్రతి విషయంలో నేను మా టీం సభ్యులు అండగా నిలబడతారని తెలియజేశారు. మన ఫోటోగ్రాఫర్స్ సమస్యలు ఇంకేమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వివరించారు అలాగే గౌరవ అధ్యక్షుడిగా పరిమి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడుగా హరీష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా కల్కి వెంకటేశ్వరరావు కోటేశ్వరరావు సతీష్ రెడ్డి హరివిల్లు సత్యనారాయణ ఎల్ఈడి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయగా కార్యవర్గ సభ్యులుగా సౌజన్య సుబ్బారావు ఫణి కుమార్ కృష్ణ గాంధీ మురళి నరేష్ ప్రభాస్ అన్వర్ భాష నరసింహారావు ప్రమాణ స్వీకారం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తిరుపతి రావు జిల్లా బాధ్యులు సతీష్ తిరుమల రావు రఘు హరేంద్రనాథ్ రాఘవాచార్యులు అలాగే సత్తుపల్లి మండల జిల్లా కార్యదర్శి సుమాంజలి స్టూడియో రాము పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మిగతా ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేశారు

# పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదు

**– సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి,– కత్తుల వీరమ్మ మెమోరియల్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థుల కు ఏకరీతి దుస్తులకు కావలసిన బూట్లు పంపిణీ**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పేద విద్యార్థులకు చేయూత అందించాలని వారికి కొండ ంత అండగా ఉండాలని సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి అన్నారు. శుక్రవారం ఆమె కత్తుల వీరమ్మ మెమోరియల్ ఎయిడెడ్ పాఠశాలలో 61 మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థు లకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, అప్పుడే వారు చదువులో రాణించ గలుగుతారని సుధారాణి అన్నారు. విద్యను మించింది ఏదీ లేదని, పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కావొద్దన్నారు. మనిషికి కావలసింది ఆహారమే కానీ, విద్యలో రాణించాలంటే విద్యార్థులకు ఆహార్యం ముఖ్యం కాబట్టి ఈ స్కూల్ పిల్లలకు యూనిఫాం ఉంది కానీ బెల్ట్ కొనుక్కోవడం కూడా చాలా కష్టమైన విషయం అని తీసుకొని బూట్లు అందించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలో ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు, అలివేలు ఉపాధ్యాయురాలు నాగమణి పాల్గొన్నారు.

# సాంప్రదాయ యూరియా వద్దు నానో యూరియా ముద్దు

**–మండల వ్యవసాయ అధికారిణి వాణి**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని గట్టు సింగారం గ్రామంలో ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రేయర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొ న్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటు ందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతా దులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని ఆమె సూచిం చారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహి తంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడే ందుకు సహకరించాలని రైతులకు సూచించారు. అనంతరం కూసు మంచి గ్రామంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వంశీకృష్ణ , సాయిరాం, సౌమ్య రైతులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు మోక్షం ఎన్నడు

**-విద్యార్థుల వెతలు తీరేది ఎప్పుడు.**
**-జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి.**
**-సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా.**
**-ఏఐఎస్ఎఫ్ - ఎస్ఎఫ్ఐ - పిడిఎస్యు - జార్జిరెడ్డి పిడిఎస్యు ఆధ్వర్యంలో రాస్తారోకో.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు మోక్షం ఎన్నడని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ జార్జిరెడ్డి పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మంద సురేష్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక ఖమ్మం రూరల్ మండలం లో జేఎన్టీయూ విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ హైవే పై రాస్తారోకో విద్యార్థి సంఘాల నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జేఎన్టీయూహెచ్ పాలేరు (మద్దులపల్లి) లో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలకు సొంత భవనాలు మరియు రెగ్యులర్ ఫ్యాకల్టీ, ల్యాబ్స్, లైబ్రరీ,లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వారు అన్నారు,వసతులు లేని బిల్డింగ్ లో ఇంజనీరింగ్ కళాశాలను ఖమ్మం కేంద్రంగా తరలించాలని డిమాండ్ చేశారు,ఖమ్మంలో గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేశారు కానీ అప్పటి పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం (మద్దులపల్లి) గ్రామానికి వారు తీసుకెళ్లి అక్కడున్నటువంటి ఐటిడిఎ స్టడీ సర్కిల్ భవనాన్ని ఇంజనీరింగ్ కళాశాలకు కేటాయించడంతో విద్యార్థులు ఎలాంటి సౌకర్యాలు లేని భవనాలు ను కేటాయించడంతో విద్యార్థులు అక్కడ చదవలేక విద్యను మధ్యలోనే ఆపేస్తూ ఇంటికి వెళ్తున్న దుస్థితి ఉందన్నారు ఇంజనీరింగ్ అంటే టెక్నికల్ రంగానికి సంబంధించిన విద్య కావడంతో అసౌకర్యాల మధ్యన విద్యను అభ్యసిస్తున్నారు. అన్నారు సుమారుగా ఒక్కొక్క క్లాస్ రూమ్కు వచ్చి 80 మంది విద్యార్థులు ఉండడంతో అదే క్లాస్ రూమ్స్ మరియు వాటినేహాస్టల్ కూడా ఉపయోగించుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని



ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు సుమారుగా ఇప్పటికే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు కేటాయించిన భవనంలో 300 నుంచి 400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కొత్త విద్యార్థులు వస్తారు వారు వారి పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు.సొంత భవనాలను రెగ్యులర్ ప్రొఫెసర్లు లేకపోవడం వలన విద్యార్థుల ఫెయిల్యూర్ శాతం ఎక్కువగా ఉ ంది అని అన్నారు కళాశాల నుంచి మహిళా వసతిగృహం కిలోమీటర్ దూరం ఉండడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పాలేరు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికైనా దృష్టి సారించి ఇంజనీరింగ్ విద్యార్థులకు సొంతభవనాలు నిర్మించి పూర్తిస్థాయి ప్రొఫెసర్స్, ల్యాబ్స్ ను నియమించాలి వారు అన్నారు లేనియెడల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంతవరకు దశలవారి పోరాటలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్. మనోజ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు లోకేష్ ఉమేష్. జాజిరెడ్డి పిడిఎస్యు గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామలరాము జంపన్న పిడిఎస్యు జిల్లా నాయకులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ అడ్డా కార్మికుల సర్వసభ్య సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సమావేశానికి ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండా రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు జీవన ఉపాధి దెబ్బతిన్నదని తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇసా మని హామీ ఇచ్చిందని తక్షణమే ఆటో కార్మికులకు ప్రభుత్వ హామీని అమ లు చేయాలని కోరారు . ఆటో కార్మికులకు పట్టణాలలో ఆటో స్టాండ్



కొరకు స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పించాలని ఆటో విడివిబ గాలపైన పన్ను శాతం తగ్గించి ఆటో కార్మికులు ఆదుకోవాలని ఆయన కోరారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొంగర రాజారావు. షేక్ అకీమ్. కారుమంచి పాపారావు. సురేష్. నడ్డి రాం బాబు. రమేష్. ఆదినారాయణ. అసవత్ వెంకటేశ్వరరావు. పుల్లారావు. శ్రీనివాస్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు సామాగ్రి వితరణ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 1:**





స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన కట్టా అర్లప్ప జన్మదినం సందర్భంగా వారి సతీమణి రోజానమ్మ కుమారుడు ఇస్మాయిల్ కోడలు సంధ్య స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు అందించమని 50 నోట్ బుక్స్, 50 కంబాక్స్, పెన్సిల్స్ 50, కలర్ పెన్సిల్స్ 10 బాక్సులు, రబ్బర్లు 20, శుక్రవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకి అందించడం జరిగింది. ఒక విద్యార్థికి ఒక పలక, బలపం, పుస్తకం చాలా అవసరం, అలాంటి అవసరమైన పుస్తకాలు కొనుక్కోడానికి ఇబ్బంది పడకూడదని, అంబేద్కర్ భావాలు కలిగిన వ్యక్తిగా సహృదయంతో ఇక ముందు ఫౌండేషన్ తరుపున ఏ కార్యక్రమం జరిగినాసహాయం చేయడానికి ముందుంటా అని హామీ ఇస్తూ ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఇలాంటి గొప్ప సహాయాన్ని అందించిన కట్టా అర్లప్ప, రోజానమ్మ దంపతులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు ఉబ్బన నాగరాజు, ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణలి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విష జ్వరాలు నివారణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి

**- పారిశుద్ధ్య నిధులు కేటాయించి వైద్య శిబిరాలు నిర్వహించాలి ప్రభుత్వం.**
**- సి పి ఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



వర్షాకాలం పట్టాన గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలకుండా జ్వరాలును అరికట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి, పారిశుద్ధ్య నివారణకి ప్రత్యేక నిధులు కేటాయించి వైద్య శిబిరాలు నిర్వహించాలి అని సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల విష జ్వరాలు అందించాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో విష జ్వరాలు ప్రబలకుండా మురుగునీరు చెత్త డ్రైన్లో ఎక్కువ కాలం నీరు నిలవడం వల్ల డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్,చికెన్ గున్యా లాంటి ప్రజలు బారిన పడే అనారోగ్యానికి గురవుతున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో బ్లీచింగ్ మెడికల్ క్యాంపు, ఫాగింగ్ మిషన్ ద్వారా దోమ వ్యాప్తి జరక్కుండా పిచికారి చేయాలని ప్రజలకు అవసరమైన మందులు పరీక్షలు వైద్యులు ప్రజలకు అవేర్నెస్ క్యాంపులో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు . ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# పో షకాహారంతోనే ఆరోగ్యం!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్:**
అంగన్వాడీ కేంద్రాల ను గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు సద్వినియోగ పరుచుకోవాలని ముచ్చర్ల సర్కిల్ సూపర్వైజర్. జి కృష్ణకుమారి అన్నారు.కామేపల్లి మండల పరిధిలోని కొమినేపల్లి2.అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ. పౌష్టికాహారంతో పుట్టబోయే బిడ్డ లు చిన్నారులు ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతారు అని అన్నారు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించు కోవడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని అధిగమించ వచ్చు అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అమలవుతున్న ఆరోగ్య లక్ష్మి భోజనం.. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ఎలా జరుగుతున్నది. . హాజరు శాతం. పిల్లల ఎత్తులు బరువులు, మరియు గృహ సందర్శన చేసి తల్లుల అవగాహన స్థాయిని తెలుసుకున్నారు.



# ఏపీఎంను సన్మానించిన మహిళ సంఘాలు

**-సమిష్టిగా మహిళాభివృద్ధికి కృషి చేద్దాం- ఏపీఎం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి01) సింగరేణి కేంద్రంలోని ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లును ఐకేపీ సిబ్బంది, మహిళ సంఘాలు శుక్రవారం ఘనంగా సన్మానించాయి. ఇప్పటి వరకు కారేపల్లి మండలానికి ఇంచార్జ్ ఏపీఎంగా పని చేసిన పిడమర్తి వెంకటేశ్వర్లు ను రెగ్యూలర్ ఏపీఎంగా ఉత్తర్వులు రావటంతో ఆయనను సన్మానించారు. ఈసందర్బంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందన్నారు. దానిని సద్వినియోగ చేసుకోవటం ద్వారా మహిళాభివృద్ధికి సమిష్టిగా పని చేద్దామన్నారు. తనపై మహిళా సంఘాలు, ఐకేపీ సిబ్బంది ఉంచిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు బీ.చైతన్య, తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా సొందు, గ్రామదీపికలు కుర్ర శ్రీను, భూక్యా రాంబాబు, మాలోత్ బాలు, నూకల సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది, -ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**
**-కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి





స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు .అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-లే-ఔట్ లో 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల డిజైన్ మ్యాప్ ఫైనల్ చేయాలి**
**-మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే -ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు.

రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు.

# సింగరాయపాలెం రెవెన్యూలో సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి ..బొంతు

**-భూ కమీషన్ సభ్యులు భూమి సునీల్ కి రైతులు వినతి**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** సింగరాయపాలెం రెవెన్యూ లో 1950,1960 పూర్వం నుండి జాగిదార్ భూములు కొనుగోలు చేసి ప్రభుత్వ పహణీ లో ఉన్న సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం రాష్ట్ర భూ కమీషన్ సభ్యులు భూమి సునీల్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కమీషన్ సభ్యులకు వివరిస్తూ.. రైతులు తమ పంట భూములు పై హక్కులు లేకపోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ,ప్రభుత్వ పథకాలు అమలుకాక చాల నష్టపోతున్నారని తెలిపారు.గతంలో వరంగల్ ట్రిబ్యునల్ తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చిందని,జాగీరీదార్ భూ సీలింగ్ చట్టం పరిధిలో ఆ భూములు రైతులకు విక్రయం చేసినట్లు కూడా ప్రభుత్వంనికి ఆధారాలతో చూపిఇచ్చారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం కొత్తగా అమలు చేసే భూ భారతి చట్టంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేసి సన్న చిన్న రైతుల పక్షాన రక్షణగా వుండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గోపవరం సోసైటి డెరైక్టర్ సంక్రాంతి నర్సయ్య, రైతులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, కట్టా రాంబాబు, రోషన్ బేగ్ రైతులు పాల్గొన్నారు.

# అయిల్ ఫాంతో అధిక లాభాలు

**-ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే పంట.. ఆయిల్ ఫామ్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు 01) మండలంలోని కొన్ని గ్రామాల్లో అయిల్ ఫాం ఇతర వ్యవసాయ పంటలతో పోలిస్తే, అన్ని విధాల లాభదాయకమని ఖమ్మం జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ అన్నారు. గురువారం సింగరేణి మండలంలోని చీమల పాడులో రైతు పోతుల వెంకటేశ్వర్లు ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 ఏండ్లు ఆదాయాన్ని ఇచ్చే పంట అని అన్నారు.కోతులు,ప్రకృతి వైపరీత్యాల నుండి హాని తక్కువతో పాటు చీడ పీడలు తక్కువగా ఆశిస్తాయన్నారు. అయిల్ ఫాం మార్కెటింగ్ సౌకర్యం ఉందన్నారు. ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల నుంచి నూనె రికవరీ పర్సంటేజ్ ప్రకారం ధరను రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తు ందన్నారు.రూ.193 విలువ గల మొక్కను ప్రభుత్వం రాయితీ మీద రూ.20 అందిస్తుందన్నారు. దీంతో పాటు నాల్గేండ్ల పాటు ఏడాదికి ఎకరాకు రూ. 4200 చొప్పున నిర్వహణ ఖర్చుల చొప్పున ఇస్తు ందన్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు 100 శాతం, బీసీ, చిన్న-సన్నకారు రైతులకు 90





శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఆయిల్ పామ్ తోటలలో డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి రూ. 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. అనంతరం పోతుల శ్రీనివాస్ కు సంబంధించిన డ్రాగన్ ఫ్రూట్ తోటను సందర్శించి, రైతు చేపడుతున్న సస్య రక్షణ చర్యలను, లాభాలను గురించి అడిగి తెలుసుకున్నారు. తాళ్లగూడెం లో బొప్పాయి,మిరప నర్సరీలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ఉద్యాన అధికారి ఆకుల వేణు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**
ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను, నిరుపేదల 10 సంవత్సరాల కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ ఈదురి జగదీశ్వరి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి 90 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నూతన రేషన్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, సన్న బియ్యం, అందుతాయన్నారు. మహిళా సంక్షేమం కోసం మండలంలో మహిళా శక్తి ద్వారా 25 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసామని, పెట్రోల్ బంక్ ఏర్పాటు, శ్రీకారం చుడుతున్నామని, మహిళ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సు కొనుగోలు, క్యాంటీన్లు



ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు కోసం ఎదురుచూస్తున్నారని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేసి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుందన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. అనంతరం రాజాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారునికి కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, వేముల రమణ రావు, నాయకులు నేరెళ్ల లాలయ్య, కట్టా శివ, ఫోట్లు వెంకటేశ్వరరావు, ఇనపనూరి జమలయ్య, రంజా శ్రీను, యువజన నాయకులు కార్యకర్తలు, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# 19వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**-ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి,**
**-మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-
ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నినాదంతో మున్సిపాలిటీల్లో వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ శుక్రవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దాసరిగడ్డ ఏరియాలో దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కావున వర్షపు నీరు ఇంటిచుట్టూ నిల్వ ఉండకుండా తగుజాగ్రత్తలు పాటించాలని, విషజ్వ



రాల బారిన పడకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకర జీవనాన్ని గడపాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్నరంజిత్, శానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్ ప్రకాష్, ఆర్పీ గంగ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై సిపిఐ(ఎం) ఫోకస్

**-ప్రజల వద్దకు సిపిఐ(ఎం)తో సంతకాల సేకరణ**
**-మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలి**
**-ప్రజల భాగస్వామ్యంతో ఆందోళనకు ప్రణాళిక**
**-అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి**
**-సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**




**వైరా సూర్య మేజర్ న్యూస్::**
స్థానిక సమస్యలపై సిపిఐ(ఎం) ఫోకస్ పెట్టిందని, ప్రజల వద్దకు సిపిఐ(ఎం) కార్యక్రమం ద్వారావైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ సంతకాల సేకరణ చేస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ తెలిపారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం మచ్చా మణి అధ్యక్షతన స్థానిక బోడెపూడి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి ప్రజలు మద్దతు కోరుతూ ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడానికి సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి మున్సిపాలిటీ ప్రజలందరూ మద్దతు తెలియజేయాలని కోరారు. మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళన చేస్తున్న పాలకులు, అధికారులు పట్టించుకొనే పరిస్థితి లేదని, వేల రూపాయలు ఇంటి పన్నులు వసూలు చేస్తూ కనీసం విధి లైట్లు కూడా వేయలేని పరిస్థితి వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉందన్నారు. కాళి స్థలాల్లో అడవులను తలపించే విధంగా చెట్లు పెరిగాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఎక్కడికక్కడ మురుగు గుంటలు ఉన్నాయని, మురుగు నీటితో దోమలు, పందులు బెడదతోపాటు, రోడ్డు చివర కరెంటు పోల్స్, వీధిలైట్లు లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారని, మున్సిపాలిటీ ప్రజల సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కోసం ప్రజల మద్దతు కోరుతూ సిపిఐ(ఎం) చేపట్టిన సంతకాల సేకరణకు ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, సంక్రాంతి నరసయ్య, రాచబంటి బత్తిరన్న, అనుమోలు రామారావు, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, ఎస్.కె నాగుల్ పాషా, తోట కృష్ణవేణి పాల్గొన్నారు.

## కీర్తిశేషులు రత్నాకర్ జయంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర సూర్య మేజర్ న్యూస్**
ఎన్టీఆర్ జిల్లా తునికిపాడు గ్రామానికి చెంది కీర్తిశేషులు రంగిశెట్టి రత్నాకర్ జయంతి సందర్భంగా అతని చిన్ననాటి స్నేహితుడు రామిశెట్టి ప్రదీప్ సహకారంతో మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో



ఆదరణ సేవ ఫౌండేషన్ లో శుక్రవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి, అనాథలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన ప్రదీప్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహ బృందం పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిపాలే శ్రేష్టం...

**-తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న సీడీపీఓ సలోమి.**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
పిల్లలు పుట్టిన వెంటనే తల్లి పాలు తాగించాలని, తల్లిపాలే శ్రేష్టమని సిడిపిఓ సలోమి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో గల అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పాల్గొని గర్భిణీలు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, ఎర్రగుంట పిహెచ్సి సిబ్బంది రాణి, ప్రేమలత, జ్యోతి, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి వాణి కుమారి సుజాత ఝాన్సీ ఆశా వర్కర్లు లలిత, నజీమా, లక్ష్మి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర , గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ లో 54 మంది బాలకార్మికులకు విముక్తి

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జూలై 1 నుండి 31 వరకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ - 11లో భాగంగా, 54 మంది బాలకార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 44 మంది బాలలు, 10 మంది బాలికలు ఉన్నారన్నారు. 53 మందిని తల్లిదండ్రులకు, ఒకరిని హెూంకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా వ్యాప్తంగా అయిదు ప్రత్యేక బృందాలు పని చేశాయని, 39 మందిపై కేసులు, 13 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. బాలల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బాలలతో పని చేయిస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 100, 112 కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీకోదండ రామాలయంలో సత్యసాయి వేద పాఠశాలలో కుంకుమ పూజలు

**వైరా సూర్య మేజర్ న్యూస్::**
వైరా లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా వాసవి వనిత కిట్టి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సత్యసా యి వేద పాఠశాల లో సత్యసాయి సేవా సమితి వారి



ఆధ్వర్యంలో మహి ళలు కుంకుమ పూజలు నిర్వహించారు కోదండ రామాలయంలో కుం కుమ పూజ కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ లు నిర్వహించారు శ్రీ వేద పాఠశాల నందు తొమ్మిదిన్నర గంటలకు వేద పఠనం భజన కార్యక్రమాలు 10 గంటలకు గోపూజలు నిర్వహించారు వేద పాఠశాల నందు చెట్లు నాటారు స్వామివారికి హా రతి అనంతరం పాఠశాల నందు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు వివిధ శాఖలధిపతులు ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు చింతోజు సీత కన్యదారి హనుమాయమ్మ కోదండ రామాలయంలో కొదుమూరి భాగ్యలక్ష్మి బొగ్గవరపు సునీత వాసవి వనిత కిట్టి సభ్యులు ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించి పూజ సామాగ్రిని నిర్వాహకులు అందించారు.

# శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపంలో జరగనున్న

**-ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా మహాసభను విజయవంతం చేయండి**

**-ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు రేగూరి హనుమంత రావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పాలేరు నియోజకవర్గ రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయండి నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంత రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ జడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా ఆదివారం జరగ నున్న కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీత చందరావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని వెల్లడించారు.రాబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఏ పార్టీలోనైనా పోటీ చేయదలచుకున్న వారికి మద్దతు తెలియజేయటం కొరకు కార్యక్రమం నిర్వహించబడు తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు, కోశాధికారులు మరియు ఆర్యవైశ్య,రాజకీయ,వ్యాపార సంబంధమైన ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు,జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడుతుందని వెల్లడించారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ 'ఇందిరమ్మ ఇళ్లు'

**-జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుం దని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీ పథకాల అమల్లో భాగంగా బోనకల్ గ్రామంలో శుక్రవారం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులందరికీ ఇల్లు నిర్మించి ఇస్తుందని, ఇంటి నిర్మాణాలను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేయా లన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణ పనులను చేపట్టి ఇల్లు నిర్మించుకునే వారందరికీ అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, మారుపల్లి ప్రేమ కుమార్, అంతోటి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, తోటపల్లి స్వామి, యార్లగడ్డ కృష్ణయ్య,వేణుగోపాల్, యార్లగడ్డ కృష్ణయ్య, అరుణ్ కుమార్, పామర్తి గంగాధర్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**




పరిమిత కాల ఆఫర్లతో వరలక్ష్మి వ్రతం వేడుకలనుమలబార్ గోల్డ్ డైమండ్స్ జరుపుకుంటుంది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ ఆభరణాలడైమండ్స్, ఎంతో పుణ్యప్రదమైన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఖమ్మం నగరం లోని మలబార్ గోల్డ్ డైమండ్స్ షో రూమ్ లో ఆగస్టు 1 నుండి 8 వ తేదీ వరకు ఆఫర్లను ప్రకటించింది. రెస్పాన్సిబుల్ జ్యువెలర్గా బ్రాండ్లలో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ భక్తి శ్రద్ధలతో శాశ్వత సౌందర్యంతో ఈ వేడుకలు జరుపుకో వడానికి విని యోగదారులను ఆహ్వానిస్తుంది.పవిత్రమైన ఈ పండుగను స్మరి ంచుకుంటూ, మీ పండుగ వేడుకలకు మెరుపులు అద్దడానికి మరియు ప్రతి పండుగకు ప్రాముఖ్యతను జోడించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడిన 100 శాతం జెన్యూన్ ఆఫర్ ను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోంది. ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30 శాతం ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చు. అదనంగా, వజ్రాల విలువపై 30.శాతం వరకు తగ్గింపును అందిస్తోంది మలబార్, 2025 ఆగస్టు 8వ తేదీ వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. నియమ నిబంధనలు షరతులు వర్తిస్తాయి.కుటుంబ శ్రేయస్సు, రక్షణ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ జరుపుకునే పండుగ ఈ వరలక్ష్మీ వ్రతం, ఆయా విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భం, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వద్ద లభించే ప్రతి ఆభరణం సంప్రదాయం, నమ్మకం కాలాతీత అందాన్ని ప్రతిబింబిస్తుంది ."మలబార్ ప్రామిసెస్" ద్వారా నమ్మకం, పారదర్శకత కస్టమర్ సంతృప్తి అనే ప్రధాన విలువలను మలబార్ గోల్డ్ డైమండ్స్ ఎల్లప్పుడు నిలబెట్టుకుంటూనే ఉంది. ప్రతి ఆభరణం 100 శాతం హెచ్.యుఐడి ధృవీకరణతో, పూర్తి ప్రామాణికత ట్రేసబిలిటీని నిర్ధారిస్తుంది. ప్రతి ఆభరణం కఠినమైన 28 పాయింట్ల నాణ్యత తనిఖీలకు లోనవుతుంది . ప్రతి కొనుగోలుకు ఒక సంవత్సరం ఉచిత బీమా మద్దతు ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని షోరూమ్లలో మీ నగలకు జీవితకాల ఉచిత నిర్వహణ లభిస్తుంది, అలాగే వినియోగదారులు తమ పాత బంగారం వజ్రాలు మార్పిడి చేసుకున్నప్పుడు 100 శాతం విలువ లభిస్తుందనే హామీ ఇస్తారు. అన్ని రకాల ఖర్చులను వివరణాత్మకంగా చూపించే పారదర్శక ధరల పట్టిక అనేది మలబార్ కస్టమర్ల అనుభవంలో ఒక ప్రామాణిక భాగం. భారతదేశం, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూఎస్ఏ, యూకే, కెనడా ఆస్ట్రేలియా వంటి 13 దేశాల్లో 400కి పైగా షోరూములతో, వివిధ భాషలు మాట్లాడే 26,000 మంది ఉద్యోగులు బృందం అంకితభావంతో పని చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా సంతృప్తి చెందిన కస్టమర్లకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాండ్ సేవలు అందించింది. బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులకు కట్టుబడి ఉండే మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తాము అమ్మే బంగారం వజ్రాలు ధృవీకరించబడిన అధీకృత మార్గాల ద్వారా నైతికంగా సేకరించబడు తున్నాయని హామీ ఇస్తుంది. కఠినమైన నాణ్యత నియంత్రణలతో మరియు అంతర్జాతీయ ధృవపత్రాలతో ప్రతి ఆభరణం అత్యున్నత నైపుణ్యం మరియు సమగ్రత ప్రమాణాలకు అనుగుణంగా తయారు. చెయ్యబడతాయని నిర్ధారిస్తుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యతకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బలంగా కట్టుబడి ఉంది, మలబార్ గ్రూపు తమ లాభాలలో 5 శాతం విద్య ఆరోగ్య సం ంక్షణ, గృహనిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన మహిళా సాధికారత కార్యక్రమాలకు కేటాయించడం ద్వారా సమాజంలో స్థిరత్వ స్థాపన తమ వ్యాపార నైతికతలో ప్రధానాంశంగా భావిస్తుంది. 1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ప్రముఖ వైవిధ్యభరితమైన భారతీయ వ్యాపార సమ్మేళన సంస్థ అయిన మలబార్ గ్రూప్ ప్రధాన సంస్థ, 7.36 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్తో, ఈ కంపెనీ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 5వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్ గా డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్ 19వ ర్యాంక్ పొందిన బ్రాండ్ గా ప్రఖ్యాతిగాంచింది.

# చర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకు ఎటువంటి నష్టంలేదు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతుంది అనే భయంతో నే టిఆర్ఎస్ మళ్లీ ప్రాజెక్టులో పేరుతో ప్రాంతీయ విభేదాలకు రెచ్చగొట్టాలని చూస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ వైరా మండల నాయకులు గ్రామ కమిటీలు ఒక ప్రకటనలో ఈ విధంగా తెలియజేశారు. కత్తులు తీయాలంటూ కాదు వాస్తవాలు మాట్లాడాలంటూ కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు నేర్చుకోవాలని ప్రతి ఏటా 3 00 టీఎంసీలు నీటి గోదావరి జలాల సముద్రం లో పోతుందని ఆనాడు టిఆర్ఎస్ పార్టీ పెట్టిన నష్టాలు భారతదేశంలో 83 వేల కోట్ల ఎకరాల సాగు భూమి ఉంది అసాధారణమైన జల సంపదను ఉందని 140 వేల ఎంసీ నీరును వృధాగా పోతుందని ఆ నీరు ఉపయోగిలేకుండా తప్పుడు ఏటా అవుతుందని ప్రజా దర్బార్లో పలికిన కేసీఆర్ నేడు దిగజారి రాజకీయాలు చేస్తున్నారని జగన్ కేసీఆర్ కలిసి పిల్లగాడికి లాగా వీరిద్దరూ అధికారంలో ఉండగా ఒకరినొకరు రైతువే వెధవలను నీ ఖండించారు రాజకీయాలను ఖండిస్తున్నారు. అంతేకాదు సి డబ్ల్యూ సి లెక్కలు ప్రకారం 3000 టీఎంసీలు గోదావరి జలాలు సముద్రం పాలవుతుందని రాయలసీమ సాగునీటి కష్టాలు తీర్చడానికి చంద్రబాబు నాయుడు కట్టే చెర్ల ప్రాజెక్టుపై నీకు అసూయ ఎందుకు తెలంగాణ ప్రజలు ఖండిస్తున్నారు నీవు అధికారంలో వచ్చేముందునీళ్లు నిధులు నియామకాలు అధికారులకి వచ్చిన తెలంగాణను సర్వనాశనం చేసి సంగతి తెలంగాణ ప్రజలు తెలుసుకొని మీ అధికారాన్ని కూడగొట్టారు తెలుగుదేశం వారి వల్ల అధికారం పోయిన అసహ్యాతో అవాకులు సేవకులు బాబుమీద తెలుగుదేశం పార్టీ మీద మాట్లాడుతున్నావు బాబు అంతా దేశమే ఎందుకు ఆ దేశం ఎందుకు? ఆయన అభివృద్ధిపై పనిచేస్తుంటే నీవునీ ప్రాంతం తోవలను రెచ్చగొట్టి పగ్గం కడుపు కోవాలని చూస్తున్నావు కానీ తెలంగాణ ప్రజలు నిన్ను చూస్తూ పరిస్థితి లేదు కావున పిచ్చి మాటలు మానేసి తెలంగాణ అభివృద్ధితో తోడుకోవాలని రెచ్చిపోకుండా మళ్ళీ ఒకసారి తెలంగాణ ప్రజలు మరియు తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారని శు క్రవారం వైరామండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల విస్తృస్తాయి సమావేశంలోని పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ నియంత్ర నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలోని మండల అధ్యక్షులు టిఆర్ఎస్ మండల కమిటీ కార్యదర్శి గాలి రామకృష్ణ పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు గొల్లపల్లి శ్రీనివాసరావు ఇండ్ల నాగేశ్వరావు మమ్మీ అర్జున్ మాజీ సొసైటీ అధ్యక్షులు మధుసూదన్ రావు వెంకటేశ్వరావు మాజీ పట్టణ అధ్యక్షులు ప్రదీప్ వెంకటకృష్ణ మోహన్రావు శ్రీనివాసరావు రమేష్ గరికపాడు గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు మీద శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

**-వైద్యాధికారి.డాక్టర్ ఎండి.సనా**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో మూడవ అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు.కే.జానకమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.వైద్య అధికారి.డాక్టర్ సనా హాజరై మాట్లాడుతూ...స్త్రీలు ప్రసవం అయిన వెంటనే వీలైనంత త్వరగా పిల్లలకు ముర్రు పాలు పట్టించాలని సూచించారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని తెలియజేశారు. తల్లిపాలు తాగించడం వలన



బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డలు క్షేమకరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీరన్న, ఏఎన్ఎం లు భవాని, రోహిణి,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కే జానకమ్మ,ఆశా కార్యకర్తలు,పిల్లలు తల్లులు,గర్భిణీలు, బాలింత లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం... డాక్టర్ రాధాకృష్ణ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలంటే ప్రతివక్కరూ అవగాహన, భాద్యతతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని స్థానిక పెద్దగోపతి ప్రాధమిక వైద్యాధికారి రాధాకృష్ణ అన్నారు.శుక్రవారం మండల పరిధిలో చిన్నమునగాల గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా రావేళ్ళనగర్ కాలనీలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ఇంటింటికి ఫీవర్ సర్వే చేసిన వారికి ఇతర వ్యాధి లక్షణాలు ఉన్నవారికి రక్త నమూనాలు సేకరించి టెస్టుకి పంపడం జరిగిందని.అవసరానికి అనుకూలంగా రోగస్తులకు మందులు అందించారు.ఈ సందర్బంగా వైద్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,ప్రతిఒక్కరూ కనీస అవగాహనతో విధిగా పరిశుభ్రతా నియమాలు పాటించాలని కోరినారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, మీమీ నివాస పరిసరాలలో పాడైన, వాడి పడేసిన వస్తువులు రిఫ్రీజీరేటర్, గాబులు, కాళ్ళీ డబ్బాలు, కొబ్బరి బొండాలు,టైర్లు తదితర వాటిల్లో నీరు నిలువ వాటిలో దోమలతో పాటు, తదితర కీటకాలు వృద్ధి చెంది, మనుషులపై స్వేరవిహారం చేఆటం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్,తదితర రోగాలు ప్రభలి ఆరోగ్యంపై



తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.కనుక అటువంటి వాడి పడేసిన వస్తువుల్ని కాల్చడం లేదా నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తగు జాగ్రత్తలు పాటించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయతీ సెక్రటరీ చిట్టెమ్మ, పీహెచ్ఎన్ జమున, హెచ్ఈఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎం రమాదేవి, ఎంసిహెచ్పి భవాని, ఆశా వర్కర్లు పాపగంటి కస్తూరి, బంక రాంబాయి, తదితరులు ఉన్నారు.

# ఖిల్లా రోప్ వే తో పర్యాటక అభివృద్ధి.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి



పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కెఆర్ఆర్ఏ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అభినందించిన

**-శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, గణపారపు వీరన్న, జిల్లా సిపిఐ కార్యదర్శి: దండి**

**-ఏజెంట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:ఖమ్మం రూరల్ రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంబాల వెంకటేశ్వర్లు**






**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలం రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గత నెల 25న ఖమ్మం రూరల్ మండలం రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందిన అంబాల వెంకటేశ్వర్లు ఆయన కార్యవర్గం శుక్రవారం స్థానిక ఏదిలాపురం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ హాల్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో అధ్యక్షుడిగా అంబాల వెంకటేశ్వర్లు, సెక్రెటరీగా దుంపల, ఉపేందర్ ఉపాధ్యక్షుడిగా వై సతీష్, జాయింట్ సెక్రెటరీగా పసుపులేటి వెంకట్ , ట్రెజరీగా మల్లాది మల్లయ్య ప్రమాణ స్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, గణపారపు వీరన్న, ఆర్ ఆర్ ఆర్ డెవలపర్స్ సిఎండి వై సైదులు, మిడకంటి వెంకట్ రెడ్డి, గుణగంటి శ్రీనివాసరావు, జూలకంటి శ్రీనివాసరావు, చెరుకుపల్లి భాస్కర్, యూనియన్ గౌరవాధ్యక్షులు బి సత్యనారాయణ, ఎస్.కె హుస్సేన్, జి రాము, మోర్ నరేందర్, సునీల్, శేఖర్, సహదేవ్,వీరబాబు, ఖదీర్, బానోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లది కీలకపాత్ర అని అన్నారు. ఈ అసోసియేషన్ కు తమ వంతుగా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో తాము అసోసియేషన్కు అండగా నించుతామన్నారు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులు

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన బోనకల్ ప్రజలు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో విద్యుత్తు వినియోగం పెరగడంతో లోవోల్టేజ్ సమస్య వల్ల విద్యుత్ సరఫరాలో నిరంతరం అంతరాయం వల్ల ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో బోనకల్ మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాల పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకుల వినతులు అందించారు. ప్రజా సమస్యకు స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లోవోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు సమస్యను గుర్తించి బోనకల్ ప్రధాన రహదారి ప్రక్కన నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించారు.

స్థానికుల సమస్యకు పరిష్కారం చూపిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి బోనకల్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి టి మనోహర్, లైన్ ఇన్స్పెక్టర్ అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ భూక్య భద్రునాయక్, కాంగ్రెస్ నాయకులు గూడా నరసయ్య శాస్త్రి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఎకరానికి నీటిని అందించేందుకు కృషి

**ఎత్తిపోతుల పథకం చైర్మన్ యలగాల భూషయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రతీ ఎకరానికి నీటిని అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు చెరువు మాధారం ఎత్తిపోతుల పథకం చైర్మన్ యలగాల భూషయ్య పేర్కొన్నారు.లిఫ్ట్ నీటిని శుక్రవారం విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెరువుమాధారం ఎత్తిపోతుల పథకం నీటి ద్వారా ఆయకట్టు కింద ఉన్న ప్రతీ ఎకరానికి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రాయగూడెం, కొంగర ,కట్టుకాచారాం, అప్పలనరసింహాపురం, వల్లభి గ్రామాలకు చెందిన దాదాపు 4,800 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు తెలిపారు.చెరువు లో నీటి సామర్థ్యం ఉన్న వరకు నిరంతరం లిఫ్ట ద్వారా రైతులకు నీటిని అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం, రైతుల సహాకారంతో ఎత్తిపోతుల పథకం ను విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం మూడు పంపుల ద్వారా నీటిని

# కుర్నవల్లి సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా శ్రీనివాస్ కుమార్



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

కుర్నవల్లి సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా జి శ్రీనివాస్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న సొసైటీ మేనేజింగ్ కమిటీని తొలగిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా సహకార అధికారి ఉత్తర్వుల మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలి...

-సంక్షేమ హాస్టల్ లల్లో సమస్యలు పరిష్కరించాలి... కేవీపీఎస్




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని కేవీపీఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు అరేంపుల ఉప్పలయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో కొమ్మ శ్రీను మాట్లాడుతూ.... అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తున్నారని, భూములు,ఇండ్లు ఉన్నవారికే మళ్ళీ ఇల్లు కేటాయించడం దుర్మార్గమన్నారు.అర్హుల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు.దళితులు ఎంతోమంది ఇళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో దళితులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సంక్షేమ పథకాలు అర్హులకు వచ్చేలా ముగ్గురు మంత్రులు చొరవ చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామన్నారు... సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ప్రభుత్వం చొరవ చేసి విద్యార్థులు విష జ్వరాల బారిన పడకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు,సంఘం నాయకులు మునగాల నాగయ్య,నూకల బాలరాజు,గుర్రం వెంకన్న,నందిగామ లక్ష్మయ్య,వెలుతురు రామనాథం,యాదగిరి, పేరాల వీరబాబు, ప్రభుదాస్,నూకల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సందర్భంగా 50,000 విరాళం ప్రకటించారు. .

– విజయలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం.వెంకటయ్య పాలెం ఖమ్మం రూరల్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఖమ్మం రూరల్ మండలంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంవి పాలెం నందు గత 14 సంవత్సరాలుగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేసే జులై 31న పదవీ విరమణ చేసిన శ్రీమతి జి విజయలక్ష్మి తన పదవీ విరమణ సందర్భంగా పాఠశాలకు 50 వేల రూపాయలు ఖర్చు చేసి సౌండ్ సిస్టంను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు గ్రామ పెద్దల సమక్షంలోబహూకరించారు. అహుజా కంపెనీకి చెందిన సౌండ్ బాక్సులు ఆమ్ప్లిఫియర్ స్పీకర్ కార్డు లెస్ మౌత్లు బహుకరించారు. వారికి గ్రామ పెద్దల తరఫున పాఠశాల సిబ్బంది తరపున విద్యార్థిని విద్యార్థుల తరపున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు వారియొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం





ఖమ్మం (సూర్య బ్యూరో):

బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల వివాహం జరిగిన పలువురు కొత్త దంపతుల ఇళ్లకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఆశీర్వదించారు. జహీర్ పురా ప్రాంతానికి చెందిన బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాసరావు కుమారుడు అజయ్ వివాహం భవానితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు బాతురాజు కనకయ్య సోదరుడు, ఖమ్మం గాంధీనగర్‌కు చెందిన చంద్రయ్య కుమారుడు శ్యామ్ వివాహం ఆమనితో జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన జంటను ఆశీర్వదించారు.

**మంకెన రమేష్‌కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు**

ఖమ్మం కార్పొరేషన్‌లోని బైపాస్ రోడ్డున గల భరత్ హెూమ్స్ అపార్ట్‌మెంట్‌లో, ఫ్లాట్ నెం.301లో గృహ ప్రవేశం నిర్వహించిన మంకెన రమేష్ గృహాన్ని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గారు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలుపుతూ, గృహ ప్రవేశం సందర్భంగా సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ నాయకులు రవి నాయక్, తోట వీరభద్రం, తొట్టె వెంకన్న, గజ్జెల వెంకన్న కుటుంబ సభ్యులు గంధం కోటేశ్వరరావు,వేముల క్రిష్ణ, బసవయ్య, వెంకటేశ్వర్లు, లోకేష్, ఉపేంద్ర భవాని ప్రసాద్ లతో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, తన్నీరు రవి, వాకాదని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువత రేగళ్ల కృష్ణప్రసాద్, షారుక్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.,

# “పాలేరు అంటేనే కాంగ్రెస్”

– మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరుదయాకర్ రెడ్డి

– వివిధ పార్టీల నుంచి గొల్లగూడెం కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



ఏదులాపురం : సూర్య మేజర్ న్యూస్:

“పాలేరు అంటేనే కాంగ్రెస్. ఈ నేల ఎప్పటినుంచో ప్రజాస్వామ్య పక్షాన నిలిచింది. ప్రజల గుండెల్లో ఎప్పటికీ కాంగ్రెస్‌కే స్థానం ఉంటుంది” అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాదాపు 50 కుటుంబాలు ఈ చేరికలో భాగమయ్యాయి. కొత్తగా వచ్చిన వారికి కండువా కప్పి దయాకర్ రెడ్డి ఆహ్వానం పలికారు. “కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ చేరికలకు ప్రేరణ” అని ఆయన పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో తిప్పట్ల శ్రీను, సారిక నాగరాజు, తాళ్ళ భద్రం, బట్టు సత్యనారాయణ, బొడ్డు సైదులు, నర్రా సతీష్, మోదల కోటయ్య, నర్రా వేణు, చీర్లా నాగరాజు, ఏనుగు చెమ్మా రెడ్డి, తలసాని గణేష్, బండపల్లి గవాస్కర్, షేక్ గౌస్ తదితరులు ఉన్నారు.ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మలాది మల్లయ్య, కార్యదర్శి సత్తి యాకయ్య, నాయకులు కుర్రి హస్సేన్, గంగుల గోపి, పల్లెబోయిన వీరబాబు, బోయిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కొత్తగా వచ్చిన వారిని స్వాగతించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో సూరయ్య బంజర గ్రామానికి చెందిన వాంకుడోతూ వీరన్నకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాగమయి దయానందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రామ్ సింగ్, కేలోతు సురేష్ నాయక్, వాంకుడోతు సూర్య, వాంకుడోతు కమల, నాన్నకు, ధర్మసోతు రామకృష్ణ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోట్రు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



కల్లూరు సూర్య న్యూస్

ఆగస్టు 1 :

వ మండల పరిధి యర్రబోయినపల్లి ప్రముఖ పారిశ్రామికవేత్త పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ (అధినేత) చైర్మన్ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పోట్రు ప్రవీణ్ కిరణ్ సోదరుడు పోట్రు శ్రీకాంత్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎర్రబోయినపల్లి గ్రామము వారి నివాస గృహంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అనంతరం ప్రవీణ్ భారీ కేక్ను కట్ కట్ చేశారు సందర్బంగా ఖమ్మంలో గల మన అన్న క్యాంటిన్ లో 50 మంది సభ్యులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వారు చేపట్టారు శ్రీకాంత్ జీవితంలో ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వారి బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు అభిమానులు ప్రవీణ్ కిరణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువుల దిగుమతి తగ్గించడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

## – పొటాష్, అమ్మోనియం నైట్రేట్ స్వదేశీ నిల్వల వృద్ధి పెంపునకు ఎలాంటి ప్రోత్సాహకాలిస్తున్నారు

## –లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

ఢిల్లీ: ఎరువుల దిగుమతిని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశం ప్రస్తావిస్తూ. .పొటాషియం, అమ్మోనియం స్వదేశీ నిల్వల వృద్ధికి ప్రోత్సాహకాల వివరాలను తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర ఎరువులు రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.లి గనులు మరియు ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ ( ఎంఎండీఆర్ ) చట్టం ఆధారంగా.. ఈ ఏడాది 24వ తేదీ నాటికి గనుల మంత్రిత్వ శాఖ గ్లాకోనైట్ ( పొటాషియం ఖనిజం ) యొక్క ఏడు బ్లాకులను వేలం వేసిందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. మొలాసిస్ లో 14.5 శాతం పోటాష్ ఉంటుందని, చక్కెర పరిశ్రమ నుంచి తీసుకున్న మొలాసిస్ ద్వారా 60 శాతం పొటాష్ సాగు భూమికి లభిస్తుందని, ఏడాది నుంచి దీనిపై టన్నుకు రూ.345 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. 2024 –25 బడ్జెట్లో అమ్మోనియం నైట్రేట్ పై బేసిక్ కస్టమ్ డ్యూటీ ( బిసిడి) 7.5% నుంచి 10 శాతానికి పెరిగిందని చెప్పారు. వాణిజ్య శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్( డిజిటిఆర్) దేశీయ పరిశ్రమకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. సేంద్రియ ఎరువుల ప్రోత్సాహకానికి మార్కెట్ డెవలప్మెంట్ అసిస్టెన్స్ ( ఎండీఏ) రూ.1500/ ఎం టి ని ఆమోదించిందని, నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర విభాగాల ఆధ్వర్యంలో



స్వదేశీ ఎరువుల నిల్వల పెంపకానికి రూ. 1,451 కోట్లు వెచ్చించామని, ఇందులో పరిశోధన కోసం రూ.360 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పర్యావరణ అనుకూల కొత్త పురుగుల మందుల తయారీకి, అత్యంత ప్రమాదకరమైన మందుల వాడకాన్ని ఆపేయడానికి.. యూనిడో ఫార్మ్ ప్రాజెక్టు చేపట్టినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. వేప మరియు ట్రైకోడెర్మా, ఇతర బ్యాక్టీరియా జాతి తో తెగుళ్ల నివారణ ఎరువుల తయారీకి ప్రణాళిక రూపొందించామని వివరించారు.

# వనం కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ బీఆర్ఎస్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే కాగా ఖమ్మం కార్పొరేషన్లోని ముస్తఫా నగర్ నందు వారి నివాసానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఇలియాజ్, కార్యదర్శి సలీం, శేషు, కరిముల్లా, జమల్, లాలా, జబ్బర్, రియాకత్ అలీ, ఇస్మాయిల్, నెమలి కిషోర్ ఉన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు , మన తెలంగాణ దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లు మాతృమూర్తి వనం లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్డులో ఉన్న వనం వెంకటేశ్వర్లు నివాసానికి నామ నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వనం కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు




వెంకట్రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మురారి, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి సూర్య బ్యూరో సత్యనారాయణ, నగర అధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి వేణు, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పురుషోత్తం, కోశాధికారి కళ్యాణ్, ఎలక్ట్రానిక్ మీడియా మహేందర్, ప్రింట్ మీడియా మేడి రమేష్, నాగేశ్వరరావు, పయనీర్ ఎలక్ట్రానిక్ బుర్రి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవ రావు, మరికంటి రేణుబాబు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, షారుక్, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.





# దండికి రియల్ వ్యాపారులు- ఏజెంట్స్ సన్మానం





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ను ఖమ్మం రూరల్ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్, RRR, వారాహి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సిటీ చైర్మన్ వెంకట్రావు శాలువతో సత్కరించి, అభినందనలు తెలిపారు . అలాగే ప్రముఖ రియల్ వ్యాపారి మన్నేటి నాగేశ్వరరావు , దండి సురేష్ ను నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ వ్యాపారులు గణపరపు వీరన్న, జూలకంటి శ్రీనివాసరావు, గుడివాడ శ్రీను, ఏజెంట్ అసోసియేషన్ సభ్యులు అంబాల వెంకటేశ్వర్లు , సతీష్ ,ఉపేందర్ ,వెంకట్, మల్లయ్య, పలు అసోసియేషన్ సభ్యులు బానోతు సత్యనారాయణ, వెంపటి కోటయ్య, తేనే సహదేవ్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు బి.శ్రీను, ముఖేష్, ప్రమోద్, రవి, బాలరాజు, పూర్ణ, మోహన్ తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ వద్ద నిరసన గళం ఎత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## – కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర ఎంపీలతో పాల్గొన్న రామసహాయం




ఢిల్లీ: భారత ఎన్నికల సంఘం ( ECI), ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( SIR) తీరుకు వ్యతిరేకంగా పార్లమెంట్ వద్ద శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గళమెత్తారు. SIR అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబట్టి.. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర లోక్ సభ సభ్యులతో కలిసి కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అంటూ.. నిరసనతో హోరెత్తించారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

### ఆదివాసి జేఏసీ కమిటీ అధ్యక్షులు పాయం రమేష్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పై లంబాడీలు సుగాలీలు బంజారాలకు చెందిన తెగల నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని ఆళ్లపల్లి జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు పాయం రమేష్ ఓ ప్రకటనలో అన్నారు. ఈ మేరకు మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోని వలస లంబాడి బంజారా ఎస్టి హోదా నుంచి తొలగించాలని జేఏసీ కమిటీ సభ్యులు డిమాండ్ భద్రాచల ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును విమర్శించే అర్హత ఈ లంబాడి బంజారా సుగాలి తెగలు లేదని స్పష్టం చేయడం జరిగింది 1976లో ఎలాంటి కమిషన్ లేకుండా దొడ్డిదారిలో చేరిన విద్య రాజకీయంగా ప్రభుత్వ కొలువులో లబ్ధి పొందుతూ ఆదివాసులను అన్యాయానికి గురి చేస్తున్నారు అన్యాయాన్ని గుర్తించిన ఆదివాసి ముద్దుబిడ్డ ప్రజాప్రతినిధిగా ఆదివాసి తరఫున ఓదార్ సొసైటీ మెంబర్గా సుప్రీంకోర్టులో సుప్రీంకోర్టును ఆశ్రమించారు గుర్తు చేశారు. అలాగే 1976లో ఎలాంటి కమిషన్ చేయకుండా ఎస్టీ జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 342 నిబంధనలను ఉల్లంఘించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు గొగ్గెల వినోద్, ఏదూల రమేష్, పూనెం సురేష్,కొమరం రవి, కొమరం వెంకటేశ్వర్లు,పాయం సంతోష్,పాయం నవీన్,కృష్ణ, పాయం సత్యనారాయణ, గొగ్గెల భాస్కర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన సిపిఐ నాయకులు



**అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** మున్సిపల్ కమిషనర్ నాగరాజును సీపీఐ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం అశ్వరావుపేట మున్సిపాలిటీ స్థితిగతులను వివరించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన సదుపాయాల కల్పన గురించి వారికి వివరించారు. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా సమతుల్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ,విజయకాంత్, సిపిఐ నాయకులు సయ్యద్ రజ్వీ,చీపుర్ల సత్యవతి,గద్ద సూర్య కుమారి,షేక్ రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

# గిరి పుత్రులకు వైద్య సేవలు

### ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి మండల పరిధిలోని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరి పుత్రులు నివసించే అడవి రామవరం గ్రామంలో ఊరి దూరం సమాజానికి వెలువేయబడినట్లుగా జీవనం సాగించే గిరి పుత్రుల జీవన విధానం ఆగమ గోచారం ఎటువంటి మౌలిక సదుపాయాలు పొందకుండా అనాగరిక జీవితం అవలంబించే గిరి పుత్రుల గుండెచప్పుడు విన్న ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య సిబ్బంది వాగులు వంకలు దాటి సైతం హెల్త్ క్యాంపు నిర్వహించారు. తదనంతరం రోగస్థులకు,గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి వారికి తగిన జాగ్రత్తలు చెప్పి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల కారణంగా గిరిజన ఆదివాసి బిడ్డలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోని వైద్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ నరేష్, శ్రీధర్ బాబు, రేవతి, ఏఎన్ఎం సావిత్రి, ఆశ కార్యకర్త సమత, తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీలక్ష్మి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా దుబ్బల శ్రీలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం పోలీస్ ట్రైనింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి సాధారణ బదిలీల్లో భాగంగా జూలూరుపాడుకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సీఐ శ్రీలక్ష్మికి ఎస్సై బాధావత్ రవి బొకే అందించి స్వాగతం పలికారు. జూలూరుపాడులో విధులు నిర్వహించిన ఆలేటి ఇంద్రసేనారెడ్డి ను హైదరాబాద్ ఐ జి కార్యాలయం కు బదిలీపై వెళ్లారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నడుచుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు.

# అమ్మ పాలే అమృతం...

### ముర్రు పాలలో పోషకాలు మెండు

**ప్రారంభమైన తల్లిపాలు వారోత్సవాల**

**వారం పాటు అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు**



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–:** ఏటా ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలం నిర్వహిస్తారు.బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు అందించేలా తల్లులకు సహాయం చేయడం ఈ వారోత్సవాల లక్ష్యం.తల్లిపాలు శిశు ఆరోగ్యానికి అమృతం. సహజ రోగిని రోదక శక్తిని అందిస్తాయి.ఈ పాలలో పోషకాలు, విటమిన్లు ,లక్టోజన్ ,ఉండటం వల్ల శిశు పెరుగుదలకు ,మెదడు చురుకుదనానికి ,జ్ఞాపకశక్తి పెరుగుదలకు దోహద పడతాయి. ఆరు నెలల పాటు రోజుకు 12సార్లు పాలు తాగించాలని వైద్యులు సూచిస్తున్నారు..

**ప్రయోజనాలు....**

తల్లిపాలు శిశువుకు ప్రోటీన్లు, క్యాల్షియం,విటమిన్లు,అందించి రక్తహీనత, అంటువ్యాధుల నుంచి కాపాడుతాయి.నిమోనియా, డయేరియా,క్యాన్సర్, గుండె జబ్బులు ,ఆస్తమా ,దయాబెటిస్ వంటి వ్యాధులను నివారిస్తాయి. స్థూలకాయం పోషకార లోపం తగ్గించి శిశు మరణాలను అరికడతాయి .డబ్బా పాలకు బదులు తల్లిపాలు తప్పనిసరి అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**అవగాహన కార్యక్రమాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోతో పాటు మండలాల్లో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు గర్భిణీలకు జాగ్రత్తలు బాలింతలకు కౌన్సిలింగ్ అందిస్తారు. అంగన్వాడి సిబ్బంది ఇంటింటికి తిరిగి ఏడు నుంచి 24 నెలల పిల్లలకు పోషకాహారం ఇవ్వాలని సూచిస్తారు తల్లిపాల ప్రాధాన్యం శిశు ఎదుగుదలపై వివరిస్తారు

**అవగాహన కల్పిస్తాం - అంగన్వాడి సూపర్వైజర్ కే రాణి**



బిడ్డకు సరిపడా పాలు ఉండాలంటే గర్భంలో ఉన్నప్పటి నుంచి తల్లి పౌష్టికాహారం తీసుకోవాలి ప్రోటీన్లు ఉండే పాలు చేపలు గుడ్లు పండ్లు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి బాలింతలకు గర్భిణులకు అవగాహన కల్పిస్తున్నమన్నారు.

**ముర్రుపాలతో బిడ్డలకు క్షేమం:డాక్టర్ వీరబాబు పిల్లల వైద్యుడు**



బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు కచ్చితంగా పట్టించాలి. మొదటగా వచ్చే పాలను ముర్రుపాలు అంటారు దీంతో బిడ్డకు కావాల్సిన పోషకాలు అందుతాయి. రోగ నిరోధక శక్తి లభిస్తుంది మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి. తల్లిపాలు పట్టించేటప్పుడు పడుకొని కాకుండా కూర్చోబెట్టి పాలు తాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మంచి బరువు అదే విధంగా ఎదుగుదల పెరుగుతుంది రెండు గంటలకు ఒకసారి బిడ్డను పాలు తాగిపించాలి దానివల్ల బిడ్డ క్షేమంగా ఉంటారు.

# వృధా ఖర్చులు వద్దు.. ఉపయోగపడే పనులు ముద్దు



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** పుట్టినరోజు సందర్భంగా వేడుకలంటూ వేలాది రూపాయలు ఖర్చు చేసే బదులు చిన్నదైనా పెద్దదైనా ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి పనిని చేస్తే తృప్తి నెక్స్ట్ లెవెల్ గా ఉంటుంది. బాల్య మిత్రుడి పుట్టినరోజు సందర్భంగా ఒక మంచి పని చేయాలని నిర్ణయించుకున్న మిత్రబృందం చేసిన మంచి పని అందరి ప్రశంసలు పొందుతుంది. చర్ల మండలానికి చెందిన సిద్ది రాజేష్ నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా అతడి బాల్య మిత్రులు మద్ది లక్ష్మి నర్సింహారెడ్డి, వినయ్, అరుణ్ బాబులు చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి బ్లడ్ ప్రెజర్ తెలుసుకోవడానికి ఉపయోగించే ఎలక్ట్రానిక్ మిషన్ ను వితరణగా అందించారు. ఈ వితరణ చిన్నదే అయినప్పటికీ స్ఫూర్తిదాయకమని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్ పెద్దాడ గీతానంద పార్వతీ కాంత్ అన్నారు. వేడుకలకు వృధా ఖర్చులు చేసే కంటే నలుగురికి ఉపయోగపడేలా ఏదైనా మంచి పని చేస్తే తృప్తిగా ఉంటుందన్నారు.

# నేటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం**




కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం, హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం స్థలం రైతు బజార్ పోచమ్మ తల్లి టెంపుల్ కూలీ లైన్ కొత్తగూడెంలో ఆదివారం జరిగే ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందని చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం పేర్కొంది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రస్తుతము వాడుతున్న మందులు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొనిరావాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చూసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి చత్రపతి శివాజీ మహారాజు సేవా సంఘం కమిటీ సభ్యులు రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపిరెడ్డి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరు శివ, సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్, ఈర్ల శ్యామ్ వ్యవహరించనున్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న తాలూరి రవి



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిషత్ కార్యాలయ ఎంపీడీవోగా తాలూరి రవి బాధ్యతలు చేపట్టారు. జూలూరుపాడు ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన దగ్గుల కరుణాకర్ రెడ్డి గురువారం పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న తాలూరి రవి కి ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగింస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రవికి కార్యాలయ సిబ్బంది శుభాభినందనలు తెలిపారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరు కావాలని, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో రవి పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బెంచీలు విస్తరణ చేయాలి

**నవభారత్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్వి నాయకులు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం పాల్వంచ ఆధ్వర్యంలో స్కూల్స్ వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగింది. అక్కడున్నటువంటి విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకోగా విద్యార్థులు కూర్చొనుటకు బెంచీలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి, పాల్వంచ బిఆర్ఎస్వి నాయకులు వెంటనే స్పందించి,నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ అధికారులను కలిసి సిఎస్ఆర్ పాలసీ కింద పాఠశాలల విద్యార్థులకు బెంచీలు విస్తరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల మధు చందు బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య వీరు నాయక్, బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు నవభారత్ ఆనంద్, గుగులోత్ రాంబాబు,కంచర్ల రామారావు,నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా సందర్శన







**వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త**

**ముందస్తు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి**

**వైద్యశాలలో వచ్చే రోగుల పట్ల సత్ప్రవర్తనంగా ఉండాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు**

చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న రికార్డులను, పేషెంట్ ఓపి రిజిస్టర్ ను, మెడిసిన్ స్టోర్, రక్త పరీక్ష ల్యాబ్ ను, డెలివరీ సంఖ్యను ఏఎన్.సి రిజిస్టర్లు, క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను కలియతిరిగి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం రోగులు వద్దకు వెళ్లి వైద్య సేవల ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రోగులు కూడా వైద్య సేవలు బాగున్నాయని చెప్పడంతో ఆయన వైద్యుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో గ్రామాల్లో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. అలాగే గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే వైద్యశాలకు వచ్చే రోగులు పట్ల వైద్య సిబ్బంది సత్ప్రవర్తనతో ఉండి వారికి కావాల్సిన వైద్య సేవలను అందించాలన్నారు. ప్రజలు కూడా ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారని కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, జిల్లా టీబీ అధికారి పుల్లారెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, డాక్టర్ వెంకట ప్రకాష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కార్మికులను ఆదుకోవాలని డిమాండ్..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టి ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని ఆట వర్కర్స్ సీనియర్ అధ్యక్షులు సంకురమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆటో వర్కర్స్ సర్వసభ్య సమావేశం రమేష్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో వర్కర్ల కుటుంబాలు జీవన ఉపాధిని కోల్పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానాలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో వర్కర్స్ కు సంవత్సరానికి రూ 12,వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలైనా ఇంతవరకు దాని ఊసే లేదని విమర్శించారు. ఈ దిశలోనే ఆటో స్టాండ్ కోసం ప్రభుత్వ భూమి ఏర్పాటు చేసి ఆటో విడిభాగాల పై పన్ను శాతం తగ్గించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆట వర్కర్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ మిత్ర కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**సిఐటియు జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ,**

**జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్. డిమాండ్ .**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– స్వచ్ఛ మిత్ర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ డిమాండ్ చేసారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్వచ్ఛ మిత్ర కార్మికుల మహాసభ పాల్వంచ పట్టణంలో నిర్వహించారు. ఈ మహాసభలో వారు మాట్లాడుతూకనీస వేతనం రూ 26,వేలు ఇవ్వాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గతంలో ఎంఈఓ, డీఈఓ ,సత్య మిత్ర సమస్యలు పరిష్కారం కావాలని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. స్కూల్లో ఏదైనా టాయిలెట్లు కడగాలన్న ఊడువాలన్నా స్కావెంజర్ జీతంలో నుంచి ఉన్న వచ్చిన డబ్బులతోనే స్కూల్లో చీపుర్లు, ఫినాయిల్ ,యాసిడ్, పారా, గడ్డపారలు, బోచ్చలు కొంటున్నారన్నారు. తక్షణమే స్కూల్లో మెయింటెనెన్స్ కోసం ప్రభుత్వం కేటాయించే డబ్బుల్లోనే ఇవన్నీ కొనాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి పని గంటలు పెంచి, సంఘాలను పెట్టే అవకాశం లేకుండా చేస్తున్నారని, వేతనాలు పెంచకుండా , యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఏది చెబితే అది చేయాలనే నాలుగు లేబర్ కోడ్ ల చట్టాన్ని అమలు చేసి , కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. 4 లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమం లో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే సత్య. స్వచ్ఛ మిత్ర కార్మికులు వెంకట నరసమ్మ, సాజిదా, రమాదేవి, అనురాధ, లావణ్య, సమత, పెంటమ్మ, వెంకటరమణ, సులోచన, గంగమ్మ, మీనాక్షి, రమ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. సి. ఉప వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** సుప్రీం కోర్టు గత ఏడాది ఆగష్ట్ 1 ఎస్.సి. ఉప వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చినందున మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం లో శుక్రవారం నిరసన కార్యక్రమాలను మాలమహానాడు కార్యకర్తలు నిర్వహించారు. కొత్తగూడెంలోని స్థానిక బి.ఎస్.ఎన్.ఎల్. టెలిఫోన్ ఎక్స్ఛేంజి వద్దగల డా. బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలు ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర మాల మహానాడు సెక్రెటరీ జనరల్ ఎస్. మధుసూదన్ రావు (చిన్ని ) ముఖ్య అతిధిగా హాజరై బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నల్ల బ్యాడ్జీలు ధరించి కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుననుసరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ శామీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి, ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెబ్లీలో పెట్టి బిల్ పాస్ చేయడం వలన మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాలల ఉనికి కోసం, రాష్ట్రంలో మాలల సంక్షేమం, ఐక్యత కోసం రాష్ట్ర నాయకత్వం తీసుకునే ఎటువంటి నిర్ణయాలనైనా స్వీకరించి పోరాటం చేయడం



కోసం, ఎటువంటి త్యాగాలకైనా కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని, యువకులు, విద్యార్థులు ముందువరుసలో ఉండి పోరాడాలని మధుసూదన్ రావు (చిన్ని ) పిలుపునిచ్చారు. రాష్ట్ర మాలమహానాడు కార్యదర్శి కూరపాటి రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాలలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, పట్టణ కార్యదర్శి మేరుగు చింటూ, ఉపాధ్యక్షులు గాదం రాజేందర్, జల్లి రాజేష్, నాయకులు పనికల సుదర్శన్, బర్ల సంజీవరావు, నరేష్, శ్రీను, దేవస్వామి, తమ్మారావు, మద్దతు తెలిపిన బి.సి సంఘ నాయకులు జే.శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 99 జివోను రద్దు చేయాలి





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** వర్గీకరణ రోస్టర్ 99 జీవో వల్ల విద్యార్థులు,ఉద్యోగార్థుల భవితవ్యం అంధకారంగా మారే ప్రమాదం ఉన్నది కాబట్టి ఆ జీవో ను తక్షణమే రద్దు చేయాలని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జేఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆగస్టు 1వ తారీఖుని సామాజిక విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మండల అధ్యక్షుడు తోటమల్ల గోపాలరావు నేతృత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రోస్టర్ 99 జీవో వల్ల మాల,ఉప కులాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు అంధకారంగా మార్చే 99 జీవో ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఎస్సీ మూడవ కేటగిరి రోస్టర్ పాయింట్లను తగ్గించాలని, ఉద్యోగ ప్రమోషన్లను ఆపాలని, మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపులో రోస్టర్ విధానాన్ని ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలల ఉనికి లేకుండా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని ఆయన తప్పు పట్టారు. రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి 99 జీవోను రద్దు చేయాలని కోరారు. పండించుకోకుండా సామాజికంగా అణిచివేయాలని చూస్తే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో పోరాటం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు కొంగూరు నరసింహారావు, తోట ప్రభుదాస్, మండల గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్, డివిజన్ నాయకులు తోటమల్ల విజయ రావు, రుంజా రాజా,రుంజా సుమన్, పాగా రాం ప్రసాద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బోళ్ళ వినోద్,నిట్ట అబ్బులు,తోటమల్ల కృష్ణారావు,కొంగూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ ను జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు పొడిగించాలి



### కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ (రైలు నెం.11448)ను జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు పొడిగించాలని జాతీయ బి.ఎం.ఎస్ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి భారత ప్రభుత్వ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఒక ప్రకటనలో విన్నవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) గతంలో ఈ డిమాండ్‌ను లేఖల రూపంలో కూడా ప్రభుత్వానికి తెలియజేసిన విషయం గుర్తు చేశారు. దేశ ఇంధన భద్రత కోసం కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్‌లలోని ఉద్యోగులు అపార శ్రమ చేస్తున్నారు. భారతదేశం ఉత్పత్తి చేసే మొత్తం బొగ్గులో 75% వరకు కోల్ ఇండియాదే. పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో కోల్ ఇండియాకు చెందిన ఎనిమిది అనుబంధ సంస్థల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. అలాగే తెలంగాణలోని సింగరేణి కాలరీస్‌లో కూడా వేలాది మంది పనిచేస్తున్నారన్నారు.ఈ సంస్థల మధ్య ఉద్యోగుల బదిలీలు జరుగుతుంటాయి. వారి కుటుంబ సభ్యులు, బంధువులు తరచూ



ప్రయాణించాల్సి వస్తోంది. ఇటువంటి సమయంలో సరైన రైలు సౌకర్యం లేనిది పెద్ద సమస్యగా మారుతోందన్నారు.గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ (11447/11448) పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ హౌరా–జబల్పూర్ మార్గంలో నడుస్తోందన్నారు. అయితే ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల వైపు ఈ రైలు విస్తరించలేదన్నారు. ఇది అక్కడి బొగ్గు కార్మికుల అవసరాలను తీరుస్తున్నదని చెప్పలేమన్నారు. ఆ నేపథ్యంలో, శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్‌ను జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు పొడిగిస్తే వెస్టన్ కోల్‌ఫీల్డ్స్ (మధ్యప్రదేశ్, మహారాష్ట్ర) సింగరేణి కార్మికులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు గిరిబాబు



**జూలూరు పాడు, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆటో డ్రైవర్లు పడమట నర్సాపురం సేవాలాల్ మహా రాజ్ ఆలయ ప్రాంగణం వద్దరక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాన్ని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ప్రారంభించారు. ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాదాలు జరిగిన సమయంలో అపాయకర స్థితిలో ఉన్న వ్యక్తులకు రక్తం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు చేపట్టిన కార్యక్రమం మహోన్నతమైందని గిరిబాబు పేర్కొన్నారు. రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తాన్ని దానం చేసిన డ్రైవర్లకు పండ్లు పంపిణీ చేసారు. ఉత్తమమైన కార్యక్రమాన్ని చేపట్టిన ఆటో డ్రైవర్లకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## సత్తుపల్లి జెవిఆర్ఓసి బాయి బాట పట్టిన రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుక్రవారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకొని, వాటి గురుంచి ప్రాజెక్టు మేనేజర్ బి రాజేశ్వరరావు ని కలిసి సమస్యల గురించి చర్చించారు. తక్కువగా ఉన్న వివిధ డిపార్ట్మెంట్ ల మ్యాన్ పవర్ గురించి మేనేజర్ తో చర్చించారు. హెమ్ స్పేర్ పార్ట్స్ తెప్పించి రిపేర్ చేయించాలని అలానే కొత్త హెమ్ మిషనరీ వచ్చేలా చూడాలని, ఉద్యోగస్తులు అందరికీ 75% ప్లేడే ఇవ్వాలని కోరారు. స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీ లో ఇంకా మెరుగుపరచవలసిన మౌలిక సదుపాయాల గురించి, వివిధ సమస్యల గురించి చర్చించారు. మైనింగ్ స్టాప్ సమస్యలను పరిష్కరించాలని,కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలంలో ఉత్పత్తి ఏ విధంగా తీస్తున్నారు అనే దాని గురించి కూడా చర్చించారు.అనంతరం క్యాంటీన్లో ఉద్యోగులతో మమేకమై భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ సమ్మయ్య, మల్లారు కొమరయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , సురేష్ చంద్ర శేఖర్, దావూద్ రఫీ మెయిన్ కలవల శ్రీనివాస్ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ, మురళి, కిషన్ రావు, శ్రీనివాస్, రమేష్, విజయ్, గోపి, మున్వర్ ఖాన్, లింగమూర్తి, నాగేశ్వర రావు, ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సాబీర్ పాషాను సన్మానించిన మైనార్టీ నాయకులు



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) - సీపీఐ జిల్లా కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ సాబీర్ పాషాను జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం తన స్వగ్రహంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశ నుండి పేదల కొరకు నిరంతర పోరాటం చేసే సాబీర్ పాషా కుల మతాలకతీతంగా తన వంతుగా నిరంతరం శ్రమిస్తూ పేదల పక్షాన నిలబడుతున్నారని, దేవుని కృపతో వారు ప్రజలకు మరింత సేవలందించి ఆయూ ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో మైనారిటీ నాయకులు మాజిద్ ఖురేషీ, కలీం, గౌస్ పాషా, మజహర్, ఖలీల్ తదితరులకు పాల్గొన్నారు.

## సృష్టి కర్తకు భయపడండి మరణం వెంటాడుతుంది

### మంచి పనులు చేయడంలో త్వరపడండి

### షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) - భూకంపాలు, సునామీలు, వరదల లాంటి పకృతి వైపరీత్యాలు మనిషి సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతిని వెక్కిరిస్తూ మనిషి నిజ జీవితాన్ని గుర్తు చేస్తున్నాయి అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం వారం సందర్భంగా కొత్తగూడెం కార్పోరేషన్ మేధర బస్తీ లోని "మస్జిద్ ఎ వహీద్"లో ఆయన మాట్లాడుతూ, సృష్టి జీవరాశుల్లో అత్యుత్తమ జీవి అయిన మనిషి తన నిజ జీవితాన్ని మరచి సృష్టి కర్త ను ఆయన ఆదేశాలను ధిక్కరించి ధన సంపాదనే ధ్యేయంగా ఇష్టం వచ్చినట్లు, ఆధర్మాలకు , అన్యాయాలకు అక్రమాలకు పాలుపడంవల్ల అనేక అనర్థాలకు దారి తీస్తుంది అని అన్నారు. ఒకవైపు సాధించిన ప్రగతి పకృతి వైపరీత్యాల వల్ల నాశనం అవుతున్నాయి. కట్టుకున్న మేడలు పేక ముక్కల్లా కులిపోతున్నాయి. మరో వైపు వింత వింత జబ్బులు ఏ క్షణానా మరణం మనల్ని ఈ లోకం నుంచి పట్టుకు పోతుందో తెలియడం లేదు. ఇంకో వైపు క్షణిక సుఖాల కోసం మానవ సంబంధాలు మంట కలిపివేస్తున్నారు .దీనంతటికీ కారణం. మనిషి సృష్టి కర్త ను గుర్తించకపోవడమేనని ఇస్లాం బోధిస్తుంది అని అన్నారు. ఈ జీవితం శాశ్వతం కాదు. శాశ్వతమైనది మరణానంతరం జీవితం అని, ఎప్పుడూ? ఎక్కడా? ఎలా? మరణించి ఈ లోకాన్ని వీడ వలసి ఉంటుందో తెలియదు కనుక అనుక్షణం మంచిని చేస్తూ, సాటి మనుష్యులతో మంచితనంతో వ్యవహరిస్తూ జీవించాలని కోరారు. సమాజం పట్ల బాధ్యత సాటి మనుషుల పట్ల మానవతా విలువలు కలిగి జీవిస్తే మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుంది అని తెలిపారు. ఆత్మ సంతృప్తి మానవ సేవలో ఉంది. మానవ సేవయే మాదవ సేవ అని గుర్తించాలి. మానవులందరికీ సృష్టి కర్త ఒక్కడే కనుక కులమతాలకు అతీతంగా అందరితో మంచితనం తో వ్యవహరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షారుఖ్ యజ్దాని, మసీదు మౌలానా , యూసుఫ్ ఖాన్, జబ్బార్ సాబ్, ఆబీద్ హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేసిన డిప్యూటీ సూపర్డెంట్‌ను సన్మానించిన రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియా స్టోర్స్‌లో విధులు నిర్వహిస్తూ గురువారం పదవీ విరమణ చేసిన డిప్యూటీ సూపర్డెంట్ ఎండి రాజ మహమ్మద్‌ని ఐఎన్‌టియుసి పిట్ సెక్రటరీ కే నటరాజ్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ ఏరియా స్టోర్స్‌లో సుమారు 35 సంవత్సరాలు క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోగతికి సహకరించారని వారిని అభినందించారు. యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో క్రమశిక్షణ కలిగి పూర్తి చేసేవారని,వారు యూనియన్‌కి కూడా ఎంతో సేవ చేసారని అభినందించారు. యూనియన్ కుడ వారికి ఎప్పుడు అండగా ఉంటుంధని హామీ ఇచ్చారు. పదవీ విరమణ పొందిన రాజ్ మహమ్మద్‌ని స్టోర్స్ హెచ్ఓడి లక్ష్మణమూర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నిఖిల్, యశస్వి తోటి ఉద్యోగులు మరియు డిఎల్ఆర్ కార్మికులు, వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ప్రతినిధులు సకినాల సమ్మయ్య, గుడివాడ. సీతారామరాజు, కొమరయ్య ,భాను కమల్ ,పవన్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీల శంభు కృష్ణారావు కందుల నాగేశ్వరరావు, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగుల శంకర్, ఎం సంపత్ కుమార్, బుద్ధారపు లక్ష్మయ్య,అల్లి రామకృష్ణ, సామల నరేందర్,కెవి సుబ్రహ్మణ్యం, మొయినుద్దీన్, బి సురేష్,ఎన్ రాజేష్, లకావత్ వెంకటేశ్వర్లు,ఇవి గంగాధర్, గవిని నాగరాజు, తధితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ దృష్టి







కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ అగ్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య (అధ్యక్షులు), కొరిమి రాజ్ కుమార్ (ప్రధాన కార్యదర్శి) కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా పీవీకే 5 గని వద్ద గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమై కార్మిక సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. పీవీకే 5 గని వద్ద ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హుమాయూన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సాయం అందేది కాదని, కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత యాజమాన్యంతో, బ్యాంకులతో చర్చించి, ప్రమాదంలో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ. 1.20 కోట్లు వచ్చేలా సాధించిందని తెలిపారు. అదేవిధంగా సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి కూడా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామని, దీనికి కూడా సానుకూలంగా స్పందన వచ్చిందని వెల్లడించారు. జేఎంఈటీ కార్మికుల సమస్యల గురించి మాట్లాడుతూ నియామకం సమయంలో ఒక సంవత్సరంలో సర్టిఫికెట్ సమర్పించని వారిని యాజమాన్యం తొలగించిందని, ఈ సమస్యపై గత నెల 24న ఆర్ఎల్‌సీలో చర్చించామని, వారికి త్వరలో నియామక ఉత్తర్వులు లభిస్తాయని తెలిపారు. ఇది ఏఐటీయూసీ కృషి ఫలితమే అని చెప్పారు.

### యువ కార్మికుల ఏఐటీయూసీలో చేరిక

యూనియన్ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పీవీకే 5 గనిలో పలువురు యువ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ, యూనియన్ యువ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయి పవన్, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్,బుక్య రమేష్, కుర్ర రమేష్, బివి రమణ, సందీప్, శ్రీనాథ్, ప్రసాద్, శ్రీధర్, సతీష్, మహేష్, ఆఫీస్ బేరర్ సంద బోయిన శ్రీనివాస్, ఏరియా వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ మధు కృష్ణ, ఏరియా స్టోర్ ఫిట్ సెక్రెటరీ కమల్, బుక్య రమేష్, కుర్ర రమేష్, రమణ, కే రామచందర్, నారాయణ, ఎస్ రమేష్, గంగారాం, విక్రమ్, సంజయ్, సోమేష్, సుభాష్,క్రాంతి, వి సుమన్, ధర్మారావు, రవి, అక్బర్ బాషా, మధు, మనీష్, శ్రీనివాస్, తరాల బాబురావు, సుధాకర్, పుష్ప, రోహిత్, జానీ, ఎల్ రామచందర్, సంతానం పీవీకే గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు ఇతర నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జీఎం షాలెం రాజుతో ఏఐటీయూసీ నాయకుల చర్చలు

పీవీకే 5 గని గేట్ మీటింగ్ అనంతరం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించి, ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి తీసుకురావాలని కోరారు. అలాగే, ఓవర్ బర్డెన్ పనులు మాత్రమే ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, బొగ్గు తవ్వకం పనులను సింగరేణి సంస్థే నిర్వహించాలని డిమాండ్ చేశారు. పీవీకే గని కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, వారి సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లను వీకేఓసీలో సర్దుబాటు చేయాలని కోరారు. వర్క్‌షాప్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్యాంటీన్, ఆర్ఓ ప్లాంట్, ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

### జీఎం సానుకూల స్పందన

ఏఐటీయూసీ నాయకుల సమస్యలపై జనరల్ మేనేజర్ షాలెం రాజు సానుకూలంగా స్పందించారు. త్వరలో షావల్ యంత్రాలు వస్తాయని, వీకేఓసీ పనులు ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని తెలిపారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి పిలిచి ఇక్కడే సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికులకు పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఇన్‌ఛార్జ్ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి : జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) :** తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ పేర్కొన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025 గోడపత్రికలను ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని,అలాగే బిడ్డకు, మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని,దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ట్రేని కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు, నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు, 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ప్రాణం తీసిన చేపల వేట



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** చేపల వేటకు వెళ్లి కిన్నెరసాని వాగు మడుగులో మునిగి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాల మేరకు గుండాల మండలం మామకన్ను గ్రామానికి చెందిన కల్తీ ప్రవీణ్, ప్రకాష్ చేపల వేటకు వెళ్లి అనంతోగు చెక్ డ్యామ్ లో ఉన్న నీళ్లల్లో వలవేసి, వల తీయడానికి నీళ్లలో దూకాడు. ఆ చేపల వలె తనకు యమపాశమై చుట్టుకొని మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

# మంజులను పరామర్శించిన జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం**

**జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రషీద్**





**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) :** కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని రైటర్ బస్తి ఏరియాలో పేద కుటుంబానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విద్యార్థి,మహిళా నాయకురాలు జాడి మంజుల గత కొంత కాలంగా గుండె, లివర్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసినటువంటి మహిళా నాయకురాలు అనారోగ్య పరిస్థితి చూసి చలించి పోయారు.సోషల్ మీడియా లో విషయం తెలుసుకొని , వారి స్వగృహం కు వెళ్ళి కొంత ఆర్థిక సహాయం చేసి, పూర్తి విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పి ఈ విషయాన్నీ ప్రజా ప్రభుత్వం అయినటువంటి ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, మాట్లాడి పూర్తి సహకారం మీ కుటుంబానికి ఉంటుందని హామీ ఇచ్చారు అయితే ప్రస్తుతం మంజుల హైదరాబాద్ లోని మహావీర్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని రషీద్ అన్నారు.అలాగే తోటి ఉద్యమ మిత్రులు, శ్రేయోభిలాషులు, సామాజిక, విద్యార్థి, యువజన, మహిళ,రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో స్పందించి మహిళ ఉద్యమకారురాలు మంజులని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమకు తోచినంత సాయం చేయాలని అన్నారు.వారి ఉద్యమకారులు ఐలయ్య,బుడగం నాగేశ్వరరావు, రేగళ్ల శ్రీనివాస్, ఎస్ డి టి ఉసేన్, తాజుద్దీన్, వీరభద్రం, పాల్గొన్నారు.